RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ | 10 సెప్టెంబర్ 2025 బుధవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:85

# తెలంగాణలో విద్యాభివృద్ధికి అండగా నిలవండి...

**కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వినతి**

**యంగ్ ఇండియా స్కూళ్లు, ఇతర విద్యా సంస్థల అభివృద్ధికి రూ.30 వేల కోట్ల వ్యయం..**



ఢిల్లీ: తెలంగాణ విద్యా రంగంలో సమూలమార్పులు తేవడానికి తాము చేస్తున్నకృషికి మద్దతు ఇవ్వాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సుమారు 90 శాతంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల్లోని పిల్లలకు కార్పొరేట్ తరహా విద్యను అందించేందుకు తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తో నార్త్ బ్లాక్‌లోని ఆమె కార్యాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం సమావేశమయ్యారు. రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మించనున్నట్లు సీఎం తెలిపారు. ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదలయ్యాయని... మిగతా పాఠశాలలకు సంబంధించి టెండర్లు ముగిశాయన్నారు. ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు ఉంటారని... 2.70 లక్షల మంది విద్యార్థులకు ఈ పాఠశాలల్లో చదువుకునే అవకాశం లభిస్తుందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు.

అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి రూ.21 వేల కోట్ల వ్యయమవుతుందని వివరించారు. అలాగే రాష్ట్రంలో జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు రూ.9 వేల కోట్లు వెచ్చించనున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. ఈ నిధుల సమీకరణకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతో పాటు ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయించాలని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంపై చేస్తున్న వ్యయాన్ని పెట్టుబడిగా పరిగణించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు.

గత ప్రభుత్వం ఇష్టారీతిగా అధిక వడ్డీలకు అప్పులు తీసుకువచ్చిందని... వాటి చెల్లింపు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారిన నేపథ్యంలో వాటి రీస్ట్రక్చరింగ్‌కు అనుమతించాలని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారు.

సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, పోరిక బలరాం నాయక్, సురేశ్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కేంద్ర ప్రాజెక్టులు, పథకాల సమన్వయ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

# రాబోయే మూడు సంవత్సరాల్లో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు

## మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హామీ



**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 9 (ప్రజాబలం)** కూసుమంచి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టమైనా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూనే ఉన్నాం. పేదలకు అండగా నిలవడం మా ప్రభుత్వ ధ్యేయం. రాబోయే మూడు సంవత్సరాల్లో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తాం" అని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు మంగళవారం పాలేరు నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నాయకన్‌గూడెం గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. నర్సింహులగూడెం గ్రామంలో రూ. 1.33 కోట్లతో కిష్టాపురంనర్సింహులగూడెం పీఆర్ రోడ్డుకు, కిష్టాపురం గ్రామంలో రూ. 1.61 కోట్లతో కిష్టాపురం%-%పోచారం పీఆర్ రోడ్డుకు, రూ. 2.40 కోట్లతో కిష్టాపురం%-%ముత్యాలగూడెం పీఆర్ రోడ్డుకు శంకుస్థాపనలు చేశారు. జుజ్జులరావుపేటలో రూ. 88 లక్షలతో జుజ్జులరావుపేట ఆర్ అండ్ బి రోడ్డును మల్లాయిగూడెం పీఆర్ రోడ్డుతో కలిపే బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కూసుమంచి జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించి వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశించారు.



కూసుమంచి తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శాండ్ బజార్‌ను ప్రారంభించారు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్కువ ధరకే ఒక టన్ను గోదావరి ఇసుకను రూ. 1100కు, ఇతర అవసరాలకు టన్ను రూ. 1300కు అందుబాటులో ఉంచాం అని మంత్రి తెలిపారు అనంతరం కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నేలకొండపల్లి మండలానికి చెందిన 42, ఖమ్మం రూరల్ మండలానికి చెందిన 82 మొత్తం 124 మందికి కాటమయ్య రక్షక కిట్లు పంపిణీ చేశారు. కూసుమంచి మండలానికి చెందిన 18 మందికి కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన 20 మంది క్రైస్తవ మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిది లక్షల 15 వేల కోట్ల రూపాయల అప్పు చేసి పేదలపై భారాలు మోపింది. పేదలకు ఇళ్లు కడితే కమిషన్లు రావని వదిలేసింది. కానీ వేల కోట్లు దండుకోవచ్చని కాళేశ్వరం ప్రాజెక్టును అతి తక్కువ ఖర్చుతో కట్టారు. ప్రస్తుత ఇందిరమ్మ ప్రభుత్వం మాత్రం భిన్నంగా పేదల కోసం నిజాయితీగా పనిచేస్తోంది. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం అని గుర్తు చేశారు ఇల్లు అవసరమైన ప్రతి అర్హుడి కల నెరవేర్చే వరకు ప్రభుత్వం వెనుకడుగు వేయదని పొంగులేటి భరోసా ఇచ్చారు



# కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి పనులు

## మంత్రి దామోదర్ రాజనర్సింహా



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 9 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** అందోల్ నియోజకవర్గం పరిధిలోని టేక్మాల్ మండలంలోని, మంత్రి దామోదర్ రాజనర్సింహ, పల్లెల ప్రగతికి ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యతనిస్తూ, సకల సౌకర్యాలతో మోడల్ స్కూల్ ను తీర్చిదిద్ది, విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించే దిశగా అడుగులు, మోడల్ స్కూల్ విద్యార్థుల సామర్థ్యాలను, పరీక్షించి సంతృప్తి చెందిన మంత్రి, 28,కోట్ల 45,లక్షల రూపాయల నిధులతో, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు, టేక్మాల్ మండలంలోని, రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో 20,కోట్ల రూపాయల వ్యయంతో, బిటి రహదారులకు శంకుస్థాపనలు, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 8, కోట్ల 45,లక్షల రూపాయల వ్యయంతో, వీటి రహదారులకు శంకుస్థాపనలు చేశారు, రాష్ట్ర వైద్య ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ ఈ సందర్భంగా మాట్లాడుతూ, పల్లెల ప్రగతికి ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యతనిస్తూ, కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు, కొనసాగిస్తుందని, మోడల్ పాఠశాల,మరియు కళాశాలలకు, మౌలిక వసతులు కల్పిస్తూ, నాణ్యమైన గుణాత్మక విద్య అందించే చర్యలు తీసుకుంటున్నామని, మంత్రికి ఈ సందర్భంగా అన్నారు, అలాగే మంత్రి టేక్మాల్ మండలం వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనల కార్యక్రమంలో పాల్గొన్నారు, ముందుగా ధనురా గ్రామంలో,రూ,4, లక్షల అంచనా వ్యయంతో, కొత్తపల్లిలోని చింతకుంట వరకు, రోడ్డును, టేక్మాల్ ధనురా రోడ్డును,రూ, 3, లక్షల వ్యయంతో బీటీ రోడ్డు పటిష్టపరుచుటకు, శంకుస్థాపన అనంతరం, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్,( ఎన్ టి ఎఫ్ డి ) నిధులతో రూ, 5.19, కోట్ల రూపాయల వ్యయంతో, ఎల్లంపల్లి తాండ, మోరువని కుంట తండా, యోగ్యతాండా, మీదుగా( ఆర్ అండ్ బి) రోడ్డు టు ఎల్లంపేట ఎక్స్ రోడ్డు వరకు, శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు, అనంతరం మోడల్ స్కూల్ ను పరిశీలించారు, మోడల్ స్కూల్ మౌలిక వసతులపై సంబంధిత జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఉపాధ్యాయులతో సంప్రదింపులు జరిపి, కంప్యూటర్ ల్యాబ్ వెంటనే ప్రారంభించాలని, మీకు కావాల్సిన అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని, హామీ ఇచ్చారు, తదుపరి గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో,రూ, 326, లక్షల రూపాయల వ్యయంతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి, వెంకటాపూర్ తాండా వరకు, బీటీ రోడ్డు కు శంకుస్థాపనలు చేశారు, ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఆర్డీవో రమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ శ్రీరామ్, మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్, ఆర్ అండ్ బి ఈఈ సర్దార్ సింగ్, పంచాయతీరాజ్ ఈఈ నరసింహులు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి నీలిమ, ట్రైబల్ వెల్ఫేర్ డిఈ భాష, వివిధ ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ రమేష్, మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుబేదార్ మాన్ కిషన్, ఎల్లంపల్లి సత్యనారాయణ, జోగిపేట్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లారెడ్డి, విష్ణువర్ధన్, అనిల్ కుమార్, యూసుఫ్, మజార్,లక్ష్మణ్, విద్యాసాగర్,కిషన్, భూమిరెడ్డి,రామచందర్, శ్రీధర్ చారి, నరసింహారెడ్డి, రామగళ్ళ అంజయ్య, తదితరులు పాల్గొన్నారు....

# ఢిల్లీ: జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



రీజినల్ రింగు రోడ్డుకు (నార్త్ పార్ట్) సంబంధించి 90 శాతం భూ సేకరణ పూర్తయినందున పనుల ప్రారంభానికి ఆర్థిక, క్యాబినెట్ అనుమతులు ఇప్పించాలని వినతి

జాతీయ రహదారులు, రోడ్డు రవాణా శాఖ (MoRTH) నిబంధనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన డీపీఆర్‌కు అనగుణంగా రీజినల్ రింగు రోడ్డు (సౌత్ పార్ట్)కు అనుమతులు ఇప్పించాలని కేంద్ర మంత్రిని కోరిన సీఎం

రావిర్యాల-ఆమన్‌గల్-మన్ననూర్ రహదారిని నాలుగు వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారిగా నిర్మించాలని వినతి

మన్ననూర్-శ్రీశైలం (ఎన్‌హెచ్ 765) నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్‌కు అనుమతించాలని కేంద్ర మంత్రి గడ్కరీని కోరిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్-మంచిర్యాల మధ్య నూతన గ్రీన్‌ఫీల్డ్ రహదారిని జాతీయ రహదారిగా మంజూరు చేయాలని వినతి

హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు 12 వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారికి అనుమతి ఇవ్వాలని కేంద్ర మంత్రిని కోరిన సీఎం...

ప్రజాబలం

10 సెప్టెంబర్ 2025 బుధవారం

# ఎఐతో సమస్యలకు పరిష్కారం..

ప్రపంచంలో ఎఐ విస్తరిస్తోంది. ప్రతి రంగంలోనూ వేగంగా వ్యాప్తిచెందుతోంది. దాన్ని అందిపుచ్చుకున్నవారు వేగంగా దూసుకెళ్తారు. లేకపోతే ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని సర్వేలు ఘోషిస్తున్నాయి. ఎఐ, రోబోలు ఏ రంగంలో వచ్చినా కూడా న్యాయ వ్యవస్థలో కూడా వస్తాయా?, చట్టాలు ఉన్నది ఉన్నట్టుగా తీర్పులు చెప్పగలవా? గత వారం రోజుల నుంచి ఓ వార్త ప్రచారంలో ఉంది. అదే ఇండియాలోని న్యాయ వ్యవస్థలో కూడా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ని ప్రవేశపెట్టాలని, పెడుతున్నారని. దీనికి సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నుంచి రాలేదు. కానీ, చర్చ మాత్రం జరుగుతోంది. మొదట జిల్లా కోర్టుల్లో న్యాయవాదులకు ఎఐ మీద ట్రైనింగ్ ఇప్పించి ఆ తర్వాత వివిధ దశల్లో కింది కోర్టులు, పైకోర్టుల వరకు దీన్ని విస్తరిస్తారనే వాదన ఉంది. చిన్న చిన్న కేసులను ఎఐ ద్వారా పరిష్కరించి, పరిశీలించవచ్చనే అభిప్రాయంలో ఉన్నట్టు కనిపిస్తోంది. భారతదేశ 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగంలో ఓ ముఖ్యమైన పాయింట్ ఉంది. 'మూడో దశ ఈ కోర్టు ప్రాజెక్టు కూడా అప్రూవ్ అయింది. మనం మరింత టెక్నాలజీ దిశగా వెళ్తున్నాం. దీంట్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆప్టికల్ క్యారెక్టర్ రికగ్నిషన్ లాంటిని వినియోగిస్తాం. పెండింగ్ కేసులు, కొన్నిసార్లు భవిష్యత్తులో తలెత్తబోయే కేసులను కూడా మనం అంచనా వేయగలం. ఈ టెక్నాలజీ పోలీస్, ఫోరెన్సిక్, జైళ్లు, కోర్టుల్లో ప్రవేశపెడుతున్నాం. దీనివల్ల వారి పని వేగం పెరుగుతుంది. మనం భవిష్యత్ తరాలకు సరిపడే విధంగా న్యాయ వ్యవస్థను తీర్చిదిద్దబోతున్నాం' అని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. కొన్ని కొన్ని నివేదికల ప్రకారం భారతదేశంలో సుమారు 5.38 కోట్ల పెండింగ్ కేసులు ఉన్నాయి. ఆ కేసులు పెండింగ్‌లో ఉన్నాయంటే దానికి కారణం జడ్జీలు మాత్రమే కాదు. లాయర్లు, కొన్నిసార్లు నిందితులు కూడా కారణమే. ఇప్పుడు ఎఐని న్యాయ వ్యవస్థలోకి ప్రవేశపెట్టడం ద్వారా రోబో జడ్జిలను తీసుకొస్తే కేసులన్నీ వెంటనే పరిష్కారం అయిపోతాయా? వాయిదాలమీద వాయిదాలు వేసుకుంటూపోయే వ్యవస్థలో త్వరితగతిన కేసులు పరిష్కారం అయ్యేనా? ముఖ్యంగా రాజకీయ నేతలు, మతపరమైన అంశాలు ముడిపడిన కేసుల విషయంలో ఎఐ, రోబో జడ్జిలు తీర్పులు ఇవ్వగలవా?.

సత్వర న్యాయం అనేది జరుగుతుందో లేదో కానీ.. కొన్ని మంచి అంశాలు మాత్రం కచ్చితంగా ఉన్నాయి. టెక్నాలజీ పెరిగిపోతున్న యుగంలో మనం కూడా దానితోపాటు ముందుకు పరుగెత్తక తప్పదు. ఇలాంటి సమయంలో కోట్లాది కేసులు పెండింగ్‌లో ఉన్న న్యాయ వ్యవస్థలో కూడా ఎఐ వినియోగం వల్ల కొంత మేలు జరిగే అవకాశం లేకపోలేదు. సత్వర న్యాయం: పెద్ద కేసులు కాకపోయినా, రెగ్యులర్‌గా వచ్చే కేసులు, ఎప్పుడూ వచ్చే ఒకే రకమైన కేసులను ఫాస్ట్ ట్రాక్ చేయడంలో ఎఐ ఉపయోగపడుతుంది. పారదర్శకత: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేదానికి ఎమోషనల్ ఇంటెలిజెన్స్ అనేది ఉండదు. కేవలం ట్రైన్ చేయబడిన అంశాల మీద ఆధారపడి పనిచేస్తుంది. దీని వల్ల మన, తన అనే భేదం ఉండదు. ఒకే రకమైన కేసుల్లో ఒకే రకమైన తీర్పులను ఇవ్వడానికి సూచనలిస్తుంది. అది పేదలైనా? పెద్దలైనా?. తద్వారా తీర్పుల్లో పారదర్శకత వస్తుంది. జడ్జిలపై పనిభారం తగ్గుతుంది, జడ్జీలు రెగ్యులర్‌గా చేసే పనులు (కొన్ని వేలపేజీల చార్జిషీట్‌లు చదవడం, సాక్షుల వాంగ్మూలాలు పదే పదే చూడాల్సి రావడం) కొంత సులువు అయిపోతాయి. చాలా వరకు పని ఎఐ చేసేయడం వల్ల జడ్జీలు త్వరితగతిన తీర్పులు ఇవ్వగలరు. కోర్టు అంటే కంప్యూటర్ కాదు. రెండు రెళ్లు నాలుగు అని చెప్పడానికీ న్యాయమూర్తులు మానవత్వం చూపిస్తుంటారు. ఆ కేసు సందర్భాన్ని బట్టి మానవతా కోణంలో చూడాల్సి ఉంటుంది. అలాగే, నైతిక విలువలు కూడా ముఖ్యం. ఎఐ ద్వారా తీర్పులు ఇస్తే ఇలాంటివేవీ మనకు కనిపించవు. ఎఐ దేవుడు కాదు. ఎఐ అనేది కూడా మనిషి చేసిన ఒక టెక్నాలజీ. ఆ ఎఐని ఎలా ట్రైన్ చేశామనేది కూడా ముఖ్యం. ఒక వర్గానికి అనుకూలంగా ఉండేలా ఎఐని ట్రెయిన్ చేస్తే అది ఆ వర్గానికి అనుకూలంగానే అభిప్రాయాలు చెప్పే ప్రమాదం ఉంటుంది. కోర్టు తీర్పుల్లో ఇలాంటివి చూసుకోకపోతే పెను ప్రమాదానికి దారి తీస్తుంది. కోర్టు తీర్పుల్లో ముఖ్యమైనది రీజనింగ్. ఏ కారణాల వల్ల, ఏయే అంశాలను బేరీజు వేసుకుని.. తాము ఈ తీర్పు చెబుతున్నామనేది న్యాయమూర్తులు ఆ తీర్పు కాపీలో చెబుతారు. దాని వల్ల న్యాయవాదులు, కక్షిదారులకు క్లియర్‌గా అర్థం అవుతుంది. వారు పైకోర్టుకు వెళ్లాలనుకుంటే దీన్ని వారు సవాల్ చేయడానికి సులువు అవుతుంది. ఏ కొత్త టెక్నాలజీలో అయినా సమస్యలు, సవాళ్లు ఉంటాయి. మరీ ముఖ్యంగా న్యాయ వ్యవస్థ లాంటి చోట ఎఐని నమ్ముకుంటే న్యాయం జరగాల్సిన చోట అన్యాయం జరుగుతుందేమో అనే భయం కూడా ఉంటుంది. మనం ఇక్కడో ఉదాహరణ చెప్పుకోవాలి. కొన్ని దశాబ్దాల క్రితం కంప్యూటర్లు వచ్చిన కొత్తలో వర్క్ లోడ్‌ను మేనేజ్ చేయడానికి కంప్యూటర్లు తీసుకోవాలని కొన్ని బ్యాంకులు భావించాయి. అయితే, దీన్ని అప్పటి ఉద్యోగులు అత్యంత తీవ్రంగా వ్యతిరేకించారు. కంప్యూటర్లు తప్పులు చేస్తాయని.. వాటి వల్ల సమస్యలు వస్తాయని, తమకు ఉద్యోగ భద్రత ఉండదని చాలా ఆందోళనలు కూడా చేశారు. కానీ ఇప్పుడు 2025లో కంప్యూటర్ లేని బ్యాంక్ లేదు. అలాగే, తొలి నాళ్లలో కొన్ని సవాళ్లను జడ్జీలు ఎదుర్కోవాల్సి రావొచ్చు. కానీ భవిష్యత్తులో అది సమస్యలను తక్కువ చేసుకుంటూ వెళ్తుంది. ఏదేమైనా ఇప్పటికిప్పుడు కోర్టుల్లో ఎఐ అనేది అంత సులువైన వ్యవహారం కాదు. కానీ, 5 కోట్లకు పైగా ఉన్న పెండింగ్ కేసులు 10 కోట్లకు పెరగకుండా ఉండాలంటే కచ్చితంగా ఒక చరిత్రాత్మక, సంచలనాత్మక నిర్ణయం తీసుకోవాలి.

## అదుపుతప్పి లారీ బోల్తా: డ్రైవర్ కు స్వల్ప గాయాలు

చెన్నూరు, సెప్టెంబర్ 9(జి.ఎన్.ఎస్): మంగళవారం, భీమారం మండలం పోలంపల్లి శివారులోని మాంతమ్మ దేవాలయం సమీపంలో 63వ జాతీయ రహదారిపై మంచిర్యాల వైపు నుంచి చెన్నూరు వైపు వెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తా పడింది. నాందేడ్ నుంచి ఛత్తీస్ గఢ్ కు చక్కెర లోడుతో వెళ్తున్న లారీ ముందు టైరు ఒక్కసారిగా పంక్చర్ కావడంతో ఈ ప్రమాదం జరిగినట్లు ఎస్ఐ శ్వేత తెలిపారు. ఈ ఘటనలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

## సెప్టెంబర్ చివరి వరకు లాభాల వాటా చెల్లించాలి

మంచిర్యాల, సెప్టెంబర్ 9(ఎ.ఎం.ఎస్): సింగరేణి కార్మికులకు సెప్టెంబర్ చివరి వారంలోపు లాభాల వాటా చెల్లించాలని బిఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మందమర్రిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాలను చెల్లించడంలో సింగరేణి యాజమాన్యం జాప్యం చేస్తోందని ఆరోపించారు.



ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఢిల్లీలోని తన నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, ఎంపీలు.
కాళోజీ చిత్రపటానికి నివాళులర్పించి ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసేందుకు బయలుదేరిన తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు.

# ఉమ్మడి నల్గొండ జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ పై జలసౌధలో సమావేశం



హాజరైన రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి...

మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారి కామెంట్స్:
రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి మన జిల్లాకు చెందిన ఉత్తమ్ కుమార్ రెడ్డి కావడం మనకు సానుకూలంశం.
పెండింగ్ ప్రాజెక్ట్ లు అన్ని స్పీడప్ అవుతున్నాయి.
నేను 2005 లో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారిని ఒప్పించి %బాదీజ% సొరంగానికి శ్రీకారం చుట్టాం...
ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ఇరిగేషన్ టన్నెల్
SLBC పూర్తి అయితే కృష్ణాలో అలకేటెడ్ నీటిని గ్రావిటీ ద్వారా తెచ్చుకోవచ్చు..
కేవలం రాజకీయ దురుద్దేశంతో పదేళ్లు పక్కన పెట్టారు..
2027 నాటికి %బాదీజ% పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి,ఇరిగేషన్ మంత్రి చెప్పడం సంతోషం..
సాగర్ బ్యాక్ వాటర్ చాలా విలువైనవి.. వాటిని చివరి వరకు అందేలా లైనింగ్ కోసం టెండరింగ్ చేసినందుకు ఇరిగేషన్ మంత్రికి రైతుల పక్షాన ధన్యవాదాలు
నార్కట్ పల్లి మండలం జిల్లాలో ఫ్లోరైడ్ ప్రభావం ఎక్కువ ఉన్న ప్రాంతాల్లో ఒకటి..
అందుకే బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్ట్ చేపట్టాం..
రిటైర్డ్ ఇంజనీర్లతో పలుమార్లు స్వయంగా చర్చించి ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టుకున్నాం
రిజర్వాయర్ ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందించాలని ప్రారంభించుకున్నాం..
ఉదయ సముద్రం డ్రింకింగ్ వాటర్ లెవెల్ మెయింటైన్ చేస్తూ..బ్రాహ్మణ వెల్లెంల కు రెగ్యులర్ గా వాటర్ పంపింగ్ చేయాలి..
రాష్ట్ర మంతా వర్షాలు పడ్డా..నల్గొండ జిల్లాలో కట్టంగూరు,మునుగోడు,నార్కట్ పల్లి లో వర్షాలు అతి తక్కువ పడ్డాయి..
ఇప్పుడు డ్రింకింగ్ వాటర్ కు ప్రాబ్లం ఉంది.
పంటకు సాగునీటి కోసం చూస్తున్నారు రైతులు పంటలు ఎండిపోయే పరిస్థితి ఉన్నది...పంపులు రెడీగా ఉన్నాయి..అధికారులకు ప్రతిసారి చెప్పాలా..? వాటర్ పంపింగ్ చేసి రిజర్వాయర్ ద్వారా సాగు నీరు అందించే ఏర్పాట్లు చేయాలి.
అంతేగాక..అప్రోచ్ కెనాల్స్ పూర్తి చేసి దిగువన చెరువులు నింపాలనే ప్రయత్నం చేస్తున్నాం..
ఇప్పటికే కొత్త ఆయకట్టు సృష్టించాం..
అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులకు వేసిన..ఈ ప్రాజెక్ట్ కు ఇప్పటి వరకు రివైజ్డ్ టెండర్లు వేయలేదు..
రైతులకు సాగునీరు అందించాలని పైపు లైన్ కోసం నా సొంతంగా 30లక్షలు ఖర్చు చేశాను..
300 కోట్లు బ్రాహ్మణ వెల్లెంల కోసం కేటాయించాలని కోరుతున్న
10 శాతం నిధులు..సుమారు 3వేల కోట్లు ఖర్చు చేస్తే ఉమ్మడి జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ అన్ని పూర్తి అవుతాయి..

# మానవత్వంతో వ్యవహరించిన సీఏఆర్ కానిస్టేబుల్‌కు టీఎస్‌హెచ్‌ఆర్‌సీ చైర్‌పర్సన్ ప్రశంస



తెలంగాణ మానవ హక్కుల కమిషన్ (%TGHRC%) చైర్‌పర్సన్, గౌరవ డా. జస్టిస్ షమీమ్ అఖ్తర్ గారు, గత వారం నగరంలో కురిసిన భారీ వర్షాల సమయంలో ఒక యువతిని రక్షించి, సురక్షితంగా ఇంటికి చేర్చిన హైదరాబాదు సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ (%CAR%) హెడ్ కానిస్టేబుల్ శ్రీధర్ వర్మ గారిని నేడు ప్రశంసిస్తూ అభినందన పత్రం అందజేశారు.

2025 సెప్టెంబర్ 4వ తేదీ సాయంత్రం హైదరాబాద్‌లో కురిసిన భారీ వర్షాల కారణంగా బంజారా హిల్స్ రహదారులు నడుము లోతు వరద నీటితో మునిగిపోయాయి. ఈ పరిస్థితుల్లో, గౌరవనీయులైన చైర్‌పర్సన్ భద్రతా బృందంలో పైలట్-కమ్-ఎస్కార్ట్ సిబ్బందిగా విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ శ్రీధర్ వర్మ గారు, రోడ్ నెం. 3 వద్ద బస్టాప్‌లో ఒంటరిగా నిలబడి భయాందోళనలకు లోనైన 22 ఏళ్ల యువతి నైనికను గమనించారు.

ఆస్ట్రేలియాలో ఎంబీఏ చదువుకుంటూ రామంతపూర్‌లో కుటుంబ సభ్యులను కలుసుకోవడానికి వచ్చిన నైనిక, తన అన్న వదిలి వెళ్ళిన తర్వాత పెరుగుతున్న వరదలో ఇరుక్కుపోయింది. నీటి భయం (హైడ్రోఫోబియా)తో విలవిలలాడుతూ, మొబైల్ ఫోన్ పనిచేయకపోవడంతో తల్లిదండ్రులను సంప్రదించలేని పరిస్థితి. ఈ సమయంలో, హెడ్ కానిస్టేబుల్ శ్రీధర్ వర్మ గారు నడుము లోతు నీటిలోకి వెళ్ళి, ఆమెకు తన జెర్కిన్ ఇవ్వడంతో పాటు ధైర్యం చెప్పి, ఆమె కుటుంబ సభ్యులను సమాచారం అందించారు.

ప్రయాణ సౌకర్యాలు లభించకపోవడంతో, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, ఆయన స్వయంగా నైనికను వానలతో ముంచెత్తిన రహదారులను దాటుతూ వనస్థలీపురంలోని ఆమె ఇంటికి తీసుకెళ్ళి, రాత్రి ఆలస్యంగా తల్లి, చెల్లెలు వద్దకు క్షేమంగా చేర్చారు.

ఈ సంఘటన పత్రికలు మరియు సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం పొందింది. దీనిపై గౌరవనీయులైన డా. జస్టిస్ షమీమ్ అఖ్తర్ గారు, హెడ్ కానిస్టేబుల్ శ్రీధర్ వర్మ గారి సేవను విధి నిర్వాహణకు మించి మానవత్వం మరియు కర్తవ్యబద్ధతకు ప్రతీకగా అభినందించారు.

ఆయన చూపిన నిస్వార్థ సేవ ఒక బాధలో ఉన్న పౌరుడి సురక్షితత్వం, గౌరవాన్ని కాపాడడమే కాకుండా, పోలీసింగ్ మరియు మానవ హక్కుల పరిరక్షణలోని అసలు స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని చైర్‌పర్సన్ పేర్కొన్నారు.

## వరద నష్టాల పునరుద్ధరణకు కలెక్టర్‌కు కాంగ్రెస్ వినతి

సిర్పూర్, సెప్టెంబర్ 9(ఎ.ఎం.ఎస్): ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని వాంకిడి, రెబ్బెన మండలాల్లో ఇటీవల కురిసిన వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, ఇతర అభివృద్ధి పనుల పునరుద్ధరణకు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అజ్మీరా శ్యామ్ నాయక్, జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దౌత్రేకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు, మాజీ జెడ్‌పిటిసి దుర్గం సోమన్న, ఎండీ నిజాం, జిల్లా గౌడ సంగం అధ్యక్షుడు మోడెం సుదర్శన్ గౌడ్, దీపక్ ముండే, మాజీ సర్పంచ్ సోమశేఖర్, గుగులోత్ రవినాయక్, రాపర్తి మురళి, గోగర్ల రాజేష్, మోర్లే విశ్వనాథ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు. వరద బాధితులకు తక్షణ సహాయం అందించాలని, దెబ్బతిన్న మౌలిక సదుపాయాలను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని వారు కోరారు.

## బైక్‌ని ఢీకొట్టిన లారీ.. భార్యాభర్తలు దుర్మరణం

ఖమ్మం, సెప్టెంబర్ 9(ఎ.ఎం.ఎస్): మంగళవారం ఎర్రుపాలెం మండలంలోని తక్కెళ్ళపాడు గ్రామ సమీపంలో లారీ ఢీకొని బైక్‌పై వెళుతున్న భార్యాభర్తలు దుర్మరణం చెందారు. మృతులు ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం, గని ఆత్కూర్ గ్రామానికి చెందిన దామినేని శ్రీనివాసరావు (54), దామినేని రజిని కుమారి (50)లు. తక్కెళ్ళపాడు నుండి ములుగుమాడు వైపు బైక్‌పై వెళ్తుండగా, అదుపుతప్పి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొనడంతో స్పాట్ లోనే మృతి చెందారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఎర్ర సముద్రంలో తెగిన కేబుల్స్..
## పలు దేశాలకు ఇంటర్నెట్ సేవల్లో అంతరాయం

ఎర్ర సముద్రంలో కేబుల్స్ తెగిపోవడంతో పాకిస్థాన్ సహా మధ్య ప్రాచ్య దేశాల్లో ఇంటర్నెట్ సేవలకు అంతరాయం ఏర్పడింది. పాకిస్థాన్, యూఏఈ దేశాల్లో ఇంటర్నెట్ వేగం మందగించిందని ప్రముఖ వాచ్ డాగ్ ఆర్గనైజేషన్ నెట్ బ్లాక్స్ ఓ ప్రకటనలో వెల్లడించింది. జెడ్డా సమీపంలో కేబుల్స్ కట్ అయినట్లు పేర్కొంది. అయితే, సముద్రం అడుగున్న ఉన్న ఈ కేబుల్స్ ఎలా తెగాయనే దానిపై స్పష్టత లేదని నిపుణులు చెబుతున్నారు. మరొక వాదన ప్రకారం.. హౌతీ రెబెల్స్ ఉద్దేశపూర్వకంగానే దాడులు జరిపి కేబుల్స్ కట్ చేశారనే ప్రచారం జరుగుతోంది. యెమెన్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న హౌతీ రెబెల్స్ గతంలో ఇజ్రాయెల్ కు హెచ్చరికలు జారీ చేశారు. గాజాలోని హమాస్ తీవ్రవాదులపై దాడులు ఆపాలని వార్నింగ్ ఇచ్చారు. ఈమేరకు ఇజ్రాయెల్ పై ఒత్తిడి పెంచేందుకే హౌతీ రెబెల్స్ ఎర్ర సముద్రంలో కేబుల్స్ కట్ చేసి ఉండొచ్చనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గతంలోనూ ఇలాగే ఇంటర్నెట్ కేబుల్స్ కట్ చేశారని ఆరోపణలు రాగా హౌతీ రెబెల్స్ ఖండించారు. తాజా ఘటనపై మాత్రం ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. సౌదీ, యూఏఈ, పాకిస్థాన్ సహా పలు దేశాల్లో ఇంటర్నెట్ వినియోగదారులు సమస్యను ఎదుర్కొంటున్నట్లు సమాచారం.

## అవిశ్వాస తీర్మానంలో ఓడిన ప్రధాని..
## ఫ్రాన్స్‌లో కూలిపోయిన ప్రభుత్వం



ఫ్రాన్స్‌లో రాజకీయ సంక్షోభం నెలకొంది. పార్లమెంటులో అవిశ్వాస తీర్మానంలో ప్రధానమంత్రి ఫ్రాంకోయిస్ బేరౌ ఓడిపోవడంతో ఆయన ప్రభుత్వం కూలిపోయింది. దీంతో, ఫ్రాన్స్ కేవలం 12 నెలల్లోనే నాల్గవ ప్రధానమంత్రిని ఎన్నుకోనుంది. గత ఏడాది డిసెంబర్‌లో ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ నియమించిన ప్రధాని బేరౌకు వ్యతిరేకంగా 364-194 ఓట్ల మెజారిటీ రావడంతో అవిశ్వాస తీర్మానంలో ఓడిపోయాడు. ఫ్రాన్స్ ఎదుర్కొంటున్న ఆర్థిక ఒత్తిడిపై బేరౌ స్వయంగా పార్లమెంటులో అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాడు. అవిశ్వాస తీర్మానానికి ముందు ఫ్రెంచ్ జాతీయ అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. ఫ్రాన్స్ అప్పులను అరికట్టడానికి తన ప్రణాళికలకు మద్దతు ఇవ్వాలని ఆయన శాసనసభ్యులను కోరారు. యూరప్‌లో రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన ఫ్రాన్స్‌పై ఉన్న అప్పులు బెదిరింపులకు గురిచేస్తున్నాయని అన్నారు. "ప్రభుత్వాన్ని కూల్చివేసే శక్తి మీకు ఉంది.. కానీ వాస్తవాన్ని తుడిచిపెట్టే శక్తి మీకు లేదు" అని పేర్కొన్నారు.

## దిగొచ్చిన నేపాల్ ప్రభుత్వం..
## సోషల్ మీడియాపై బ్యాన్ ఎత్తివేత

నిరసనలు తీవ్రతరం కావడంతో నేపాల్ ప్రభుత్వం సోషల్ మీడియాపై బ్యాన్ ఎత్తివేసింది. అత్యవసరంగా కేబినెట్ సమావేశం నిర్వహించి ప్రభుత్వం నిషేదాన్ని ఉపసంహరించుకుంది. ఈ మేరకు నేపాల్ కమ్యూనికేషన్ మంత్రి పృథ్వీ సుబ్బ గురుంగ్ మీడియాకు వెల్లడించారు. దీంతో ప్రస్తుతం నేపాల్‌లో అన్ని సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ పనిచేస్తున్నాయి. ఇదిలా ఉంటే సోషల్ మీడియా మతపరమైన విద్వేషాలు, ఫేక్ న్యూస్ ప్రచారం ఎక్కువ అవ్వడంతో అన్ని సోషల్ మీడియా సంస్థలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని గతంలో సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే ఆ ఆదేశాలను పట్టించుకోకపోవడంతో 26 సోషల్ మీడియా సంస్థలను నిషేదించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. అందులో ఫేస్ బుక్, ట్విట్టర్, వాట్సాప్, యూట్యూబ్ లాంటి ప్రముఖ యాప్స్ సైతం ఉన్నాయి. అయితే బ్యాన్ తరవాత దేశంలోని యువత అంతా రోడ్లపైకి వచ్చారు. నేపాల్ రణరంగంగా మారిపోయింది. సోమవారం విద్యార్థులు, యువత నేపాల్ రాజధాని కాఠ్మండులో నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన తీవ్రరూపం దాల్చగా పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించడంతో పాటు వాటర్ క్యానన్‌లతో అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఘర్షణలో దాదాపు 20 మంది మరణించగా మరో 250 మంది గాయపడ్డారు. నిరసనలు మరింత తీవ్రతరం అయ్యాయి. యువత ప్రధాని ఇంటినే ముట్టడించారు. దీంతో నైతిక బాధ్యత వహిస్తూ నేపాల్ హెూంమంత్రి రమేష్ లేఖక్ తన పదవికి రాజీనామా చేశారు. నేడు బ్యాన్ ఎత్తివేసిన ప్రభుత్వం సోషల్ మీడియా సంస్థలు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది.

## వాణిజ్య అడ్డంకులు
## పెరగడం వల్ల ప్రపంచ వృద్ధికి హానీ




వాణిజ్యపరమైన ఆంక్షలు, ఆర్థిక విధానాలను రాజకీయం చేయడం ప్రపంచ వృద్ధికి సహాయపడటానికి బదులు ఎక్కువ హానీ కలిగిస్తాయని భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ అన్నారు. సోమవారం బ్రిక్స్ దేశాల వర్చువల్ సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తరపున మాట్లాడిన ఆయన.. ప్రపంచ ఆర్థిక రంగంలో నేడు వాణిజ్య విధానాలు, మార్కెట్ యాక్సెస్ ప్రధాన సమస్యలు. స్థిరమైన వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికి ప్రపంచానికి నిర్మాణాత్మక, సహకార విధానాలు అవసరం. ప్రస్తుతం ప్రపంచం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. వీటిని పరిష్కరించడంలో దేశాలు విఫలమవుతున్నాయని, ప్రపంచ వాణిజ్యంలో న్యాయం, పారదర్శకత తప్పనిసరి అన్నారు. మార్కెట్ అవకాశాలను సమానంగా అందించకపోవడం మూలంగా చాలా దేశాలు నష్టపోతున్నాయని జైశంకర్ అభిప్రాయపడ్డారు. అడ్డంకులను సృష్టించడం, లావాదేవీలను క్లిష్టతరం చేయడం సహాయపడవు. వాణిజ్య చర్యలను వాణిజ్యేతర విషయాలకు అనుసంధానం చేయడం కూడా సహాయపడదని జైశంకర్ అన్నారు. చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డి సిల్వా వర్చువల్‌గా హాజరైన ఈ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రిక్స్ దేశాలు ఆదర్శంగా ముందుకు సాగాలని చెప్పారు. బ్రిక్స్ తన సభ్య దేశాల మధ్య వాణిజ్యాన్ని సమీక్షించడం ద్వారా దీన్ని అధిగమించవచ్చు. భారత్ విషయానికి వస్తే, కొన్ని బ్రిక్స్ దేశాలతో భాగస్వామ్య లోటు కనిపిస్తోంది. అందుకు వేగవంతమైన పరిష్కారాల కోసం ఒత్తిడి చేస్తున్నామని పేర్కొన్నారు.

### కేరళలో బాంబు బెదిరింపులు.. మళ్లీ సిఎం నివాసానికి..

తిరువనంతపురం: కేరళ రాష్ట్రంలో మరోసారి బాంబు బెదిరింపులు కలకలం రేపింది. సోమవారం ఉదయం కేరళ రాష్ట్ర రాజధాని తిరువనంతపురం జిల్లా కోర్టు అధికారిక ఇ మెయిల్‌కు ఓ మెసేజ్ వచ్చింది. సిఎం పినరాయ్ విజయన్ అధికారిక నివాసంతో పాటు జిల్లా కోర్టులో బాంబు ఉందంటూ ఆ ఇ మెయిల్‌లో రాసి ఉంది. దీంతో వెంటనే బాంబ్ డిటెక్షన్ అండ్ డిస్పోజల్ స్క్వాడ్ జాగిలాలతో మోహరించింది. కోర్టు లోపల, చుట్టుపక్కల ప్రాంతాలు, సిఎం అధికారిక నివాసంలో తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో ఎటువంటి బాంబు కానీ, అనుమానస్పద వస్తువులు కానీ దొరకలేదని పోలీసులు తెలిపారు. బెదిరింపు ఇ మెయిల్ పంపిన వ్యక్తిని కనిపెట్టే ప్రయత్నం చేస్తున్నామని వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే ఈ ఏడాదిలో ఇప్పటివరకూ కేరళ రాష్ట్రంలో 28 సార్లు బాంబు బెదిరింపులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. సిఎం నివాసంతో పాటు రాజ్‌భవన్, ఎయిర్‌పోర్టు, కోర్టులలో బాంబులు పెట్టినట్లు మెయిల్స్ వచ్చినట్లు పోలీసులు అధికారికంగా విడుదల చేసిన నోట్‌లో పేర్కొన్నారు.

## కెనడా మెట్రోలో భిక్షాటన చేస్తున్న
## భారతీయ యువతి వీడియో వైరల్!




కెనడాలోని ఓ మెట్రో స్టేషన్‌లో భిక్షాటన చేస్తూ భారతీయ యువతి కెమెరాకు చిక్కింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ వీడియో పై నెటిజన్లు తీవ్రంగా స్పందిస్తున్నారు. వీడియో ప్రకారం.. యువతి వయసు సుమారు 25-30 ఏళ్లకు పైగా ఉండొచ్చని నెటిజన్‌ల అంచనా. చేతిలో ఒక అట్ట ముక్క పట్టుకుని స్టేషన్‌లో కూర్చొని కన్పించింది. ఆమె ఇండియన్ అని గ్రహించిన ఓ వ్యక్తి చూసి వీడియో తీయడం మొదలు పెడతాడు. వెంటనే యువతి ముఖంపై అట్ట ముక్క పెట్టి ఫేస్ కవర్ చేస్తుంది. ఆ వ్యక్తి కంటిన్యూగా వీడియో తీయడంతో యువతి అక్కడి నుంచి వెంటనే ఎస్కేప్ అవుతుంది. కెనడియన్ స్టేషన్‌లో భిక్షాటన చేస్తున్న భారత మహిళ కనిపించిందని వీడియో పోస్ట్ చేశారు. ఈ పోస్ట్‌కు 2.3 మీలియన్ల వ్యూస్, 14 వేలకు పైగా లైక్ వచ్చాయి. ఈ ఘటనపై నెటిజన్‌లు రకరకాలుగా స్పందించారు. భిక్షాటన చేయడానికి వీసా తీసుకోని వెళ్లిందని పలువురు నెటిజన్‌లు సెటైర్లు వేశారు. యువతి చేసిన పని తప్పుగా తీసుకోవాల్సిన అవసరం లేదని, డబ్బుల కోసం చెడ్డ పనులు చేసే బదులు.. ఇలా భిక్షాటన చేయడం మంచి మార్గమేనని, వీలైతే తనకు సహాయం చేయాలని ఓ నెటిజన్ కామెంట్ హైలెట్‌గా నిలిచింది. ఈ ఘటనతో విదేశాల్లో భారతీయ విద్యార్థుల పరిస్థితిపై మళ్లీ చర్చకు దారితీసింది. విదేశాల్లో చదువుకోవడానికి లేదా ఉద్యోగాల కోసం వెళ్లిన భారతీయులు ఇలాంటి పరిస్థితులకు గురవ్వడం విచారకరమని పలువురు నెటిజన్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకోడానికి వెళ్లిన కొందరు విద్యార్థులు పార్ట్‌టైమ్ జాబ్స్ దొరకక ఇబ్బందులు పడుతుండటంతో ఇలాంటి పరిస్థితులు వస్తున్నాయని నెటిజన్లు అభిప్రాయ పడ్డారు. అయితే ఇక్కడ భిక్షాటన చేస్తున్నట్లు కన్పిస్తున్న యువతి నిజంగా విద్యార్థినేనా? లేక వేరే కారణాలతో భిక్షాటన చేస్తోందా? స్క్రిప్ట్ వీడియోనా..? అన్నది స్పష్టత రావాల్సి ఉంది. కొంత మంది నెటిజన్‌లు మాత్రం కావాలనే తీసిన ఫేక్ క్రియేటివ్ వీడియో అని కామెంట్‌లో తెలిపారు.

## నాన్-ఇమ్మిగ్రెంట్ వీసాదారులకు షాక్..
## కొత్త రూల్స్ పెట్టిన అమెరికా



సుంకాల వివాదం కారణంగా భారత్ అమెరికాల మధ్య సంబంధాలు క్షీణించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే అమెరికా వీసా నిబంధనలను కఠినతరం చేసింది. భారతీయులతో సహా నాన్-ఇమ్మిగ్రెంట్ వీసాకు దరఖాస్తు చేసుకునే వారు ఇప్పుడు ఇంటర్వ్యూ కోసం వారి దేశంలో లేదా చట్టబద్ధమైన నివాస స్థలంలో అపాయింట్‌మెంట్ తీసుకోవాలని యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ తెలిపింది. ఈ మేరకు సోమవారం ఆదేశాలు జారీ చేసింది. ఇది వెంటనే అమల్లోకి రానున్నట్టు పేర్కొంది. దీంతో వీసా దరఖాస్తుదారులు తమ దేశం లేదా యూఎస్ ఎంబసీలో వీసా ఇంటర్వ్యూకు అపాయింట్ మెంట్ తీసుకోవాల్సి ఉంటుంది. వేరే దేశాల నుంచి అప్లికేషన్ పెట్టుకోవడానికి వీలుండదు. కాగా, నాన్ ఇమ్మిగ్రెంట్ వీసా అనేది విదేశీయులు తాత్కాలిక ప్రయోజనాల కోసం యూఎస్‌లోకి ప్రవేశించడానికి అనుమతిస్తుంది. ఇది పర్యాటకం, వ్యాపారం, వైద్య చికిత్సలు సహా ఇతర కొన్ని పనులకు మాత్రమే ఇస్తారు. అమెరికా తాజా నిబంధనలతో భారతీయులపైనా ప్రభావం పడనున్నట్టు తెలుస్తోంది. సింగపూర్, థాయిలాండ్, జర్మనీలలో ఇంటర్వ్యూకు దరఖాస్తు చేసుకున్న భారతీయులను ప్రభావితం చేయనుంది. వారి దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటాయి. అలాగే అమెరికాకు వెళ్లాలనుకునే భారతీయులు విదేశాల్లో %దీ%1 (బిజినెస్), %దీ%2 (టూరిస్ట్) వీసాల అపాయింట్‌మెంట్ పొందలేరు. అంతకుముందు భారత్‌లో వీసా ఇంటర్వ్యూలకు ఎక్కువ కాలం పట్టేది. దీంతో భారతీయ పౌరులు ఇంటర్వ్యూలకు విదేశాలకు వెళ్లేవారు. ఇకపై ఇండియాలోనే వారు ఇంటర్వ్యూకు షెడ్యూల్ చేసుకోవాలి.

## ఇండియాలో టిక్ టాక్ రీఎంట్రీ..
## క్లారిటీ ఇచ్చిన కేంద్ర మంత్రి




భారత్ చైనా మధ్య మళ్లీ సంబంధాలు బలపడుతున్న సంగతి తెలిసిందే. అమెరికాతో దూరం పెరిగిన తరవాత భారత్ చైనాకు దగ్గరవుతోంది. మరోవైపు వొడాఫోన్, ఎయిర్‌టెల్ లాంటి నెట్‌వర్క్స్ టిక్ టాక్‌కు యాక్సెస్ ఇచ్చాయి. ఈ క్రమంలో ఇండియాలో బ్యాన్ చేసిన ప్రముఖ సోషల్ మీడియా యాప్ టిక్ టాక్‌కు తిరిగి అనుమతించబోతున్నారంటూ రకరకాల వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈ వార్తలపై తాజాగా కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ క్లారిటీ ఇచ్చారు. ఓ ఇంటర్వ్యూలో భారత్ లో తిరిగి టిక్ టాక్‌కు అనుమతిస్తున్నారా అంటూ ప్రశ్నించగా..తమకు టిక్ టాక్‌కు అనుమతి ఇవ్వాలంటూ ఎలాంటి ప్రతిపాదన రాలేదన్నారు. దీంతో టిక్ టాక్ రీ ఎంట్రీ వార్తలకు ఆయన చెక్ పెట్టారు. ఇదిలా ఉంటే భారత ప్రభుత్వం జూన్ 2020లో 59 చైనీస్ యాప్స్‌ను బ్యాన్ చేసింది. అప్పటికే ఇండియాలో టిక్ టాక్ యూజర్లు 200 మిలియన్లకు పైగా ఉన్నారు. దీంతో పాటు అప్పుడప్పుడే పాపులర్ అవుతున్నా హలో యాప్‌ను కూడా బ్యాన్ చేసింది. చైనీస్ యాప్స్ కీలక సమాచారాన్ని దోచుకుంటున్నాయని,స్వీయ భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందనే ఉద్దేశ్యంతోనే భారత్ చైనీస్ యాప్‌లను బ్యాన్ చేసింది. తరవాత ప్లే స్టోర్ నుండి సైతం వీటిని తొలగించారు. ఇక కేంద్ర మంత్రి తాజాగా ఇచ్చిన ప్రకటనతో టిక్ టాక్ ఇండియాలోకి రావడం కష్టమే అని అర్థం అవుతోంది.

# ఆ దేశాలపై టారిఫ్‌లు వేయడం సరైందే..

## ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ



రష్యాతో వాణిజ్యం కొనసాగించే దేశాలపై సుంకాలు విధించడం సరైందేనని, ఇది మంచి ఆలోచన అని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ తెలిపారు. రష్యా దురాక్రమణను ఆపడానికి మరిన్ని కఠిన చర్యలు అవసరమని నొక్కి చెప్పారు. తాజాగా ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. భారత్‌పై సుంకాలు విధించాలనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రణాళికలపై అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. రష్యాతో ఒప్పందాలు కొనసాగించే దేశాలపై సుంకాలు విధించడం సరైన ఆలోచన అని, యుద్ధ ప్రయత్నాలకు మద్దతిచ్చే దేశాలపై ఆర్థిక ఆంక్షలు విస్తరించాలన్నారు. మాస్కో ఆర్థికంగా నష్టాన్ని చవి చూడాలని అప్పుడు మాత్రమే నిజమైన ఫలితాలు వెల్లడవుతాయని చెప్పారు. పుతిన్‌పై ఒత్తిడి తీసుకురావడం ఎంతో అవసరమని, ఈ విషయంలో ట్రంప్ సరిగ్గానే వ్యవహరిస్తున్నారన్నారు. యుద్ధాన్ని పరిష్కరించాలంటే రష్యాతో అన్ని రకాల డీల్స్ ఆపేయాలని, మరిన్ని ఆంక్షలు విధించాలని తెలిపారు. యుద్ధ విరమణకు రష్యా అధ్యక్షుడు పుతిన్ నిజాయితీగా సంప్రదింపుల్లో పాల్గొనడం లేదని ఆరోపించారు. కాగా, రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య సంధికి భారత్ ప్రయత్నిస్తున్న తరుణంలో జెలెన్ స్కీ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ రష్యా నుండి ఆయిల్స్ కొంటున్న దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వేసిన అత్యధిక సుంకాలు సమర్థిస్తూ వుండటం ఆదేశ అద్యక్షుడు జెలన్స్కీ మూరు?డు అని తెలుస్తోంది. ఎలుక వెళ్ళి ఏనుగుతో యుద్ధం జరిగితే దాని బ్రతుకు ఏమౌతుంది. భారత్ ఉక్రెయిన్ సామాన్య ప్రజలకు మానవతా సహాయం అందించాలి కానీ ఆ దేశ మూర? అధ్యక్షుడు జెలన్స్కీ కి మాత్రం కాదు.

# ఫరీదాబాద్‌లో ఏసీ పేలి దారుణం..

# ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి..

హర్యానాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఓ ఇంట్లో ఏసీ పేలి ముగ్గురు మనుషులతో పాటు ఓ కుక్క కూడా చనిపోయింది. ఫరీదాబాద్ నగరంలోని గ్రీన్ ఫీల్డ్ కాలనీ ఆదివారం తెల్లవారుజామున నాలుగు అంతస్తుల బిల్డింగ్ లోని ఫస్ట్ ఫ్లోర్‌లో ఈ ఘటన జరిగింది. రెండవ అంతస్తులో ఎయిర్ కండిషనర్ కంప్రెసర్ అకస్మాత్తుగా పేలిపోవడంతో ఒకే కుటుంబానికి చెందిన సచిన్ కపూర్ (49), ఆయన భార్య రింకూ కపూర్ (48), వారి కుమార్తె సుజాన్ కపూర్ (13) ప్రాణాలు కోల్పోయారు. అయితే ఈ దుర్ఘటనలో సచిన్ కపూర్ దంపతుల కుమారుడు ఆర్యన్ కపూర్ (24) మాత్రం కిటికీ నుంచి దూకి ప్రాణాలతో బయట పడ్డాడు. పోలీసుల ప్రాథమిక సమాచారం ప్రకారం.. ఏసీ కంప్రెసర్ పేలడంతో మంటలు చెలరేగాయి. దీంతో ఫ్లోర్ మొత్తం దట్టమైన పొగలు అలుముకున్నాయి. గది అప్పటి వరకు గాఢ నిద్రలో ఉన్న వారు ఒక్కసారిగా లేచి భయంతో పరుగెత్తేందుకు ప్రయత్నించారు. కానీ వెళ్లే మార్గం తలుపులు లాక్ అయి ఉండటంతో శ్వాస ఆడక ముగ్గురు మృతిచెందారు. వారితో పాటు ఉన్న పెంపుడు కుక్క కూడా ప్రాణాలు ఊపిరాడక ప్రాణాలు విడిచింది. పేలుడు జరిగిన వెంటనే కాలనీలో ఉన్న స్థానికులు కొందరు బయటకు వచ్చారు. బిల్డింగ్ ఫస్ట్ ఫ్లోర్ నుంచి మంటలు రావడం గమనించిన వారు అగ్నిమాపక సిబ్బంది, పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. తర్వాత బాధితులను స్థానిక ఆసుపత్రికి తరలించారు. కానీ అప్పటికే ముగ్గురు మరణించారని వైద్యులు నిర్ధారించారు. ఏసీ కంప్రెసర్ టెక్నికల్ లోపం కారణంగా పేలిపోయినట్లు పోలీసులు ప్రాథమికంగా భావించారు. ఈ నేపథ్యంలోనే పోలీసులు పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగించారు. కుటుంబం మొత్తం చనిపోవడంతో స్థానికులు తీవ్ర విషాదంలో ఉన్నారు. సచిన్ కపూర్ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నారని, ఆయన భార్య గృహిణి అని, అని కూతురు స్కూల్, కుమారుడు జాబ్ ప్రిపరేషన్‌లో ఉన్నట్లు స్థానికుల సమాచారం.

## సమగ్ర తుది ఓటర్ల జాబితా తయారీకి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి : హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి మరియు జీహెచ్ఎంసీ కమిషనర్



హైదరాబాద్, 2025:జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలకు సంబంధించి తుది ఓటర్ల జాబితా సమగ్రంగా సిద్ధం చేసేందుకు అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి , జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ కోరారు.సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమంపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

భారత ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఇంటిగ్రేటెడ్ డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా సెప్టెంబర్ 2, 2025న ప్రచురించామనీ అన్నారు. ముసాయిదా జాబితా ప్రకారం

మొత్తం 139 లొకేషన్ లు, 407 పోలింగ్ స్టేషన్లు ఉండగా 3 లక్షల 92 వేల 669 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు.

ఈ జాబితాను అన్ని రాజకీయ పార్టీలకు అందజేసినట్లు, అలాగే తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ వెబ్‌సైట్లలో కూడా అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

ప్రతి పోలింగ్ కేంద్రానికి బూత్ లెవల్ ఏజెంట్లను (%BLAs%) నియమించి, పారదర్శకంగా, ఖచ్చితంగా జాబితా సవరణలో భాగస్వాములు కావాలని పార్టీ ప్రతినిధులను కోరారు.

సెప్టెంబర్ 17 వరకు దరఖాస్తులు, అభ్యంతరాల స్వీకరణకు అవకాశం ఉందన్నారు.

జూలై 1, 2025 నాటికి 18 ఏళ్లు పూర్తిచేసుకున్న అర్హులైన పౌరులు, సెప్టెంబర్ 17లోపు తప్పనిసరిగా ఓటరుగా నమోదు అయ్యేలా చూడాలన్నారు.

జాబితాలో ఏమైనా సవరణలు, మార్పులు చేర్పులు చేయాల్సి ఉంటే సెప్టెంబర్ 17లోపు సంబంధిత దరఖాస్తు ఫారాలు సమర్పించాలని చెప్పారు.

ఇప్పటి వరకు ఫారం-6, 6%ూ%, 7, 8 ద్వారా వచ్చిన 2,855 దరఖాస్తులు , అభ్యంతరాల్లో 8.62 శాతం దరఖాస్తులను పరిష్కరించామని, మిగతా దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని కర్ణన్ తెలిపారు.

జూబ్లిహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో

ప్రతి అర్హులైన ఓటరును జాబితాలో చేర్చేందుకు, తప్పులేని ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు రాజకీయ పార్టీల సహకారం అత్యంత అవసరమని అన్నారు.

తుది ఓటర్ల జాబితా సెప్టెంబర్ 30, 2025న ప్రచురించబడుతుందని పేర్కొన్నారు.

సమావేశానికి ఎల్.బి.నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, సికింద్రాబాద్ కాంటోన్మెంట్ బోర్డు జాయింట్ సీఈఓ పల్లవి విజయవన్ శి, అదనపు కమిషనర్ (ఎలక్షన్స్) మంగళతాయారు హాజరయ్యారు.

రాజకీయ పార్టీల తరపున నందేశ్ కుమార్ (బహుజన్ సమాజ్ పార్టీ), పి. వెంకటరమణ, పవన్ కుమార్ (భారతీయ జనతా పార్టీ), విజయ్ మల్లంగి (ఆమ్ ఆద్మీ పార్టీ), ఎం. శ్రీనివాసరావు (కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా%-%మార్క్సిస్టు), రాజేష్ కుమార్ (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్), వై. జయసింహ, కె. మాధవ్ (భారత్ రాష్ట్ర సమితి), కె. జోగేందర్ సింగ్, ప్రశాంత్ యాదవ్ (తెలుగుదేశం పార్టీ), సయ్యద్ ముస్తాక్ (ఎఐఎంఐఎం) తదితరులు హాజరయ్యారు.

సమావేశానికి ముందుగా, హైదరాబాద్ జిల్లాలో జీఐఎస్ ఆధారిత నజరి నక్ష తయారీ కార్యాచరణ ప్రణాళికపై జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించారు.

# అదానీకి పరువు నష్టం కలిగించొద్దు



న్యూఢిల్లీ : ప్రముఖ వ్యాపారవేత్త అదానీకి చెందిన అదానీ ఎంటర్‌ప్రైజెస్ గురించి పరువు నష్టానికి సంబంధించిన వార్తలు, కథనాలను పబ్లిష్ చెయ్యవద్దని కొందరు జర్నలిస్టులకు ఢిల్లీ కోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు అదానీ ఎంటర్‌ప్రైజెస్‌కు అనుకూలంగా రోహిణీ కోర్ట్స్ ప్రత్యేక సివిల్ జడ్జ్ ఆదేశాలిచ్చారు. ప్రతివాదులు తమ కథనాలు, సోషల్ మీడియా పోస్టుల నుంచి అలాంటి విషయాలను తొలగించాలని వివరించారు. ఇందుకు ఐదు రోజుల సమయాన్ని న్యాయమూర్తి కేటాయించారు. ఇలాంటి వార్తల విషయంలో తాత్కాలికంగా నిషేధాన్ని విధిస్తూ ఐదుగురు జర్నలిస్టులు, మూడు వెబ్‌సైట్లకు ఆదేశాలు జారీ చేసింది. ఐదుగురు జర్నలిస్టుల్లో పరన్ జారు, తకుర్తా, రవి నాయర్, అబిర్‌దాస్ గుప్తా, అయస్కాంత్ దాస్, ఆయూశ్ జోషిలు ఉన్నారు. అలాగే మూడు వెబ్‌సైట్లలో పరన్‌జారు.ఇన్, అదానీవాచ్.ఆర్గ్, అదానీఫైల్స్.కామ్.ఏయూలు ఉన్నాయి. తమ పరువుకు భంగం కలిగించే విధంగా కథనాలను ప్రచురిస్తున్నారనీ, కంపెనీ ప్రతిష్టను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారనీ, ఇది తమ వాటాదారులకు ఆర్థికంగా పెద్ద మొత్తంలో నష్టాన్ని కలిగిస్తోందని ఆరోపిస్తూ అదానీ ఎంటర్‌ప్రైజెస్ కోర్టులో పరువు నష్టం దావాను వేసింది. దీనిపై విచారించిన న్యాయస్థానం పైవిధంగా ఆదేశాలు జారీ చేసింది. కేసులో తదుపరి విచారణను అక్టోబర్ 9కి వాయిదా వేసింది.

# కొల్‌కతాలో 20ఏళ్ల మహిళపై గ్యాంగ్ రేప్

తన పుట్టిన రోజున అంటే సెప్టెంబర్ 5 శుక్రవారం నాడు తనకు పరిచయస్తులైన ఇద్దరు తనపై అత్యాచారం చేశారని హరిదేవ్ పూర్ కు చెందిన 20 ఏళ్ల మహిళ ఆరోపించింది. చందన్ మాలిక్, ద్విప్ బిస్వాస్ ఈ దారుణానికి పాల్పడినట్లు ఆరోపణ ప్రస్తుతం వారు పరారీలో ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. శుక్రవారం రాత్రి నిందితులు బాధితిరాలిని రీజెంట్ పార్క్ ప్రాంతంలోని ఒక ఫ్లాట్ కు తీసుకువెళ్లారు. ఆమె తన పుట్టినరోజు అని చెప్పడంతో వారు కలిసి భోంచేశారు. తర్వాత ఆమె ఇంటికి వెళ్లేందుకు ప్రయత్నించగా, తలుపులు లాక్ చేసి తనపై అత్యాచారం చేశారని ఆమె ఆరోపించింది. మర్నాడు ఉదయం ఆమె తప్పించుకుని ఇంటికి చేరిన తర్వాత హరిదేవ్ పూర్ పోలీసు స్టేషన్ లో బాధితురాలు ఫిర్యాదు చేసింది. ఎఫ్ ఐ ఆర్ ప్రకారం చందన్ మల్లిక్ అనే నిందితుడు ఆ మహిళను మలంచ దగ్గరలోని మరో నిందితుడి ద్వీప్ విశ్వాస్ ఇంటికి తీసుకువెళ్లాడు. అక్కడ ఇద్దరూ ఆమెపై అత్యాచారం చేశారని ఆమె ఆరోపించిందని హరిదేవ్ పూర్ పోలీసు అధికారి ఓ ప్రకటనలో తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అప్పటి నుంచీ వారు పరారీలో ఉన్నారు. వారిని పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. వారి ఆచూకీ తెలిస్తే చెప్పాలని స్థానికులను కూడా హెచ్చరించారు. ఈ ఏడాది జూన్ లో 24 ఏళ్ల లా స్టూడెంట్ పై సౌత్ కలకత్తా లా కాలేజీ క్యాంపస్ లో ముగ్గురు విద్యార్థులు, సెక్యూరిటీ గార్డు గ్యాగ్ రేప్ కు పాల్పడ్డారు. ఈ కేసులో ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఆ సంఘటన తర్వాత నగరంలో మహిళల భద్రత పై పెద్దఎత్తున ఆందోళనలు సాగుతున్నాయి.

# భారత్ ఫ్యూచర్ సిటీ-అమరావతి-బందరు పోర్ట్

**12 వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారి మంజూరు చేయండి....**

**ఆర్ఆర్ఆర్ (నార్త్) పనుల ప్రారంభానికి అనుమతులు ఇవ్వండి**

**మన్ననూర్-శ్రీశైలం నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్‌కు అనుమతించండి**

**హైదరాబాద్-మంచిర్యాల మధ్య నూతన గ్రీన్‌ఫీల్డ్ రహదారి మంజూరు చేయండి**

**జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వినతి**

ఢిల్లీ: భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్ట్ వరకు 12 వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణానికి వెంటనే అనుమతులు మంజూరు చేయాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం కూడా తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ రాజధానుల మధ్య గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మించాల్సి ఉందని సీఎం గుర్తు చేశారు. తెలంగాణకు సముద్ర రేవు లేనందున.. బందరు పోర్ట్ వరకు సరకు రవాణాకు వీలుగా గ్రీన్ ఫీల్డ్ రహదారి మంజూరు చేయాలని కోరారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ రహదారిలో 118 కిలోమీటర్లు తెలంగాణలో ఉంటుందని... మిగతా భాగం ఏపీలో ఉంటుందని సీఎం వివరించారు. జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఢిల్లీలోని ఆయన నివాసంలో మంగళవారం రాత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పలు జాతీయ రహదారుల నిర్మాణం, అనుమతులు, పనుల వేగవంతంపై కేంద్ర మంత్రితో చర్చించారు.

హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డుకు (నార్త్) 90 శాతం భూ సేకరణ పూర్తయినందున వెంటనే ఫైనాన్షియల్, క్యాబినెట్ అనుమతులు ఇచ్చి పనులు ప్రారంభించాలని కేంద్ర మంత్రి గడ్కరీని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కోరారు. ఆర్ఆర్ఆర్ (నార్త్)కు సమాంతరంగా ఆర్ఆర్ఆర్ (సౌత్) పనులు చేపట్టాలని..ఇందుకుగానూ వెంటనే అన్ని అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌ను ప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీశైలంతో అనుసంధానించే మన్ననూర్-శ్రీశైలం రహదారి అమ్రాబాద్ టైగర్ రిజర్వు పరిధిలో ఉన్నందున నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఈ ఎలివేటెడ్ కారిడార్ పూర్తయితే ఏపీలోని కృష్ణపట్నం రేవుతో పాటు మార్కాపురం, కంభం, కనిగిరి, నెల్లూరులకు రాకపోకలు సులువవుతాయని సీఎం తెలిపారు. రావిర్యాల-ఆమన్‌గల్-మన్ననూర్ నాలుగు వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారిని నిర్మించాలని కేంద్ర మంత్రి గడ్కరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

హైదరాబాద్-మంచిర్యాల మధ్య ఉన్న రాజీవ్ రహదారిపై వాహన రద్దీ అధికంగా ఉన్నందున హైదరాబాద్-మంచిర్యాల మధ్య నూతన గ్రీన్‌ఫీల్డ్ రహదారిని మంజూరు చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సీఆర్ఐఎఫ్ కింద రూ.868 కోట్లతో పంపిన రహదారుల పనులను మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు.

ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారు. సీఆర్ఐఎఫ్ పనులకు వారంలోపు అనుమతులు ఇస్తామని కేంద్ర మంత్రి తెలిపారు. భారత్ ఫ్యూచర్ సిటీ-అమరావతి-బందరు పోర్ట్ గ్రీన్‌ఫీల్డ్ రహదారికి సంబంధించి తమ శాఖ అధికారులను హైదరాబాద్‌కు పంపుతానని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. ఈ అంశంపై ఎన్‌హెచ్, ఎన్‌హెచ్ఏఐ అధికారులతో ఈ నెల 22వ తేదీన హైదరాబాద్‌లో సమీక్ష నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి గడ్కరీకి తెలిపారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, రేణుకా చౌదరి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రామసహాయం రఘురాంరెడ్డి, పోరిక బలరాం నాయక్, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ కే.ఎస్.శ్రీనివాస రాజు, ఆర్ అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, పీసీసీఎఫ్ డాక్టర్ సి.సువర్ణ, కేంద్ర ప్రాజెక్టులు, పథకాల సమన్వయకర్త డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

## 15 రోజుల బిడ్డను ఫ్రీజర్‌లో పెట్టి మరిచిపోయిన తల్లి

ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్‌లో షాకింగ్ ఘటన ఒకటి వెలుగుచూసింది. ప్రసవానంతర మానసిక సమస్యలతో బాధపడుతున్న ఓ తల్లి, కన్నబిడ్డనే తీసుకెళ్లి ఫ్రీజర్‌లో పెట్టింది. 15 రోజుల వయసున్న ఆ పసికందు ప్రాణాలతో బయటపడటం అదృష్టమనే చెప్పాలి. వివరాల్లోకి వెళితే.. మొరాదాబాద్‌కు చెందిన ఓ మహిళ శుక్రవారం తన 15 రోజుల శిశువును ఫ్రీజర్‌లో పెట్టింది. కొద్దిసేపటి తర్వాత ఫ్రీజర్ నుంచి చిన్నారి ఏడుపు వినిపించడంతో కుటుంబ సభ్యులు ఉలిక్కిపడ్డారు. వెంటనే అప్రమత్తమై ఫ్రీజర్ తెరిచి చూడగా, అందులో చలికి వణికిపోతున్న పసికందు కనిపించింది. హుటాహుటిన చిన్నారిని బయటకు తీసి, సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. శిశువును పరీక్షించిన వైద్యులు, చిన్నారి ఆరోగ్యంగానే ఉందని, ఎలాంటి ప్రమాదం లేదని చెప్పడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై వైద్యులు స్పందిస్తూ, ఆ తల్లి ప్రసవానంతరం తీవ్రమైన మానసిక సమస్యలతో బాధపడుతోందని నిర్ధారించారు. ప్రసవం తర్వాత శరీరంలో హార్మోన్ల మార్పులు, తీవ్ర ఒత్తిడి కారణంగా ఇలాంటి మానసిక రుగ్మతలు తలెత్తుతాయని వివరించారు. ఈ పరిస్థితిలో ఉన్న తల్లులు ఒక్కోసారి అహేతుకంగా ప్రవర్తిస్తారని, తమకు తాము గానీ, పిల్లలకు గానీ హాని చేసుకునే ప్రమాదం ఉంటుందని వైద్యులు హెచ్చరించారు. సరైన వైద్య సహాయం, కుటుంబ సభ్యుల మద్దతుతో ఈ సమస్య నుంచి బయటపడొచ్చని వారు సూచించారు.

# తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి చేస్తాం : దేవిశెట్టి శ్రీనివాస్, కుటుంబ సభ్యులు



తమ తల్లిదండ్రులు చూపిన మార్గంలో పయనిస్తూ, వారి ఆశయ సాధనకు కృషిచేస్తామని దేవిశెట్టి శ్రీనివాస్, వారి కుటుంబ సభ్యులు తెలిపారు. వారి తండ్రి స్వర్గీయ దేవిశెట్టి రాజమౌళి గారి పితృయజ్ఞం మంగళవారం కరీంనగర్, గణేష్ నగర్ లోని వారి స్వగృహం లో నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ తండ్రి దేవిశెట్టి రాజమౌళి ఆగస్టు 29 న పరమపదించారని, అలాగే జనవరి 17 న తమ మాతృ మూర్తి దేవిశెట్టి రాజమణి గారు పరమ పదించారని తెలిపారు. ఈ విధంగా ఒకే ఏడాది లో తల్లి దండ్రులు ఇరువురిని కోల్పోవడం తమ కుటుంబం లో తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని, వారి మరణం తమకు తీరని లోటని, వారి ఆశయ సాధన కొరకు కృషి చేయటం ఒక్కటే వారికీ తామిచ్చే ఘనమైన నివాళి అవుతుందని దేవిశెట్టి శ్రీనివాస్, ఆంజనేయులు, నవీన్ కుమార్, తోట అనిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఐ %డ%పి ఆర్ మాజీ డైరెక్టర్ బి. రాజమౌళి, ప్రముఖ చెస్ట్ ఫిజిషియన్ బి. సుమన్ కుమార్, పలువురు బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని దేవిశెట్టి రాజమౌళి గారికి ఘనంగా నివాళులు అర్పించారు.

# గురుకుల పాఠశాల హాస్టల్ గోడ కూలి ముగ్గురు విద్యార్థులకు స్వల్ప గాయాలు



ల విషయం తెలిసిన వెంటనే తక్షణమే స్పందించిన మంత్రి ఒదోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 09 (ప్రజాబలం ) సంగారెడ్డి జిల్లా : అందోల్ నియోజకవర్గం పరిధిలో గల మునిపల్లి, మండలం లింగంపల్లి, లోని, గురుకుల పాఠశాలలో హాస్టల్ గోడ కూలిన ఘటనలో ముగ్గురు, (3) విద్యార్థులు స్వల్ప గాయాల పాలైన, ఘటనపై విషయం తెలుసుకున్న తక్షణమే స్పందించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, తక్షణమే స్పందించి, ఈ ఘటన సమాచారం తెలుసుకున్న వెంటనే, ప్రమాదవశాత్తు హాస్టల్ గోడ కూలి, ముగ్గురు విద్యార్థులు స్వల్పంగా గాయపడిన ఘటన ప్రదేశాన్ని మంత్రి పరిశీలించారు జరిగిన ఘటనపై మంత్రి అధికారతో చర్చించారు, హాస్టల్





లోని మిగిలిన భవనాల స్టాండర్డ్స్ ను పరిశీలించి ఉపయోగానికి పనికిరాని వాటిని, బ్లాక్ చేసి నివేదిక సమర్పించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఆర్ అండ్ బి శాఖ అధికారులను ఆదేశించారు, హాస్టల్ గోడకూలి ముగ్గురు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని, హాస్టల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు విద్యార్థుల క్లాసులు యధావిధిగా కొనసాగేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ ను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు..

# తెలంగాణ సమాజాన్ని తన కవితలతో జాగృతం చేసిన గొప్ప ప్రజాకవి కాళోజీ: జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్



హైదరాబాద్, సెప్టెంబర్ 09, 2025:తెలంగాణ సమాజాన్ని తన కవితలతో జాగృతం చేసిన గొప్ప ప్రజాకవి కాళోజీ అని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ అన్నారు.

మంగళవారం ప్రజాకవి కాళోజీ జయంతినీ పురస్కరించుకుని

జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో

ఆయన చిత్రపటానికి కమిషనర్ ఆర్ వి కర్ణన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తెలంగాణ భాషా సాహిత్యానికి కాళోజీ చేసిన సేవలన కమిషనర్ ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

తెలంగాణ యాస, భాష కోసం వారు చేసిన కృషికి గుర్తింపుగా

కాళోజీ జయంతినీ తెలంగాణ భాషా దినోత్సవ జరుపుకుంటున్నామని కమిషనర్ తెలిపారు.

తెలంగాణ భాషకు అస్తిత్వ స్పృహను పెంచడంలో కాళోజీది కీలకపాత్ర అని కొనియాడారు. కాళోజి స్ఫూర్తి, తెలంగాణ సాధనలో, ప్రగతిలో ఇమిడి ఉందన్నారు.

# మహిళా సాధికారతకు ఊతమిస్తున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు

## గ్రేటర్ వ్యాప్తంగా జీహెచ్ఎంసీ సహకారంతో 33 క్యాంటీన్లు



హైదరాబాద్, సెప్టెంబర్ 9, 2025:మహిళల ఆర్థికాభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన 'ఇందిరా మహిళా శక్తి' క్యాంటీన్లను స్వయం సహాయక సంఘాలు(SHG) విజయవంతంగా నిర్వహిస్తున్నాయి.

మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో గత ఏడాది 'ఇందిరా మహిళా శక్తి' పథకానికి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

ఇందులో భాగంగా నగరంలో జిహెచ్ఎంసీ సహకారంతో ప్రస్తుతం నగరంలో 33 కాంటీన్లను మహిళలు నిర్వహిస్తున్నారు.

వీటిని నిర్వహిస్తూ సంఘాల మహిళలు ఆర్థిక పురోభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారు.

ప్రజలకూ నామమాత్రపు ధరలో పోషకాహార భోజనం అందుతోంది.



ఈ కాంటీన్లు మహిళలకు కేవలం ఉపాధి మాత్రమే కాకుండా ఆత్మవిశ్వాసం, స్వావలంబన, గౌరవం కలిగించే మార్గంగా మారాయి.

ఎన్ బి టి నగర్ కు చెందిన

స్నేహిత స్వయం సహాయక సంఘానికి చెందిన వసంత, మరో నలుగురు సభ్యులు కలిసి బ్యాంకు నుండి రూ.5 లక్షల రుణం తీసుకుని జిహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్‌లో ఇంద్రా మహిళా శక్తి కాంటీన్‌ను ఈ సంవత్సరం మార్చిలో స్థాపించారు. ఈ క్యాంటీన్ ను మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత రెడ్డి లు ప్రారంభించారు.

వారు విజయవంతంగా క్యాంటీన్ ను నడుపుతూ, ఉద్యోగులు, సందర్శకులకు సేవలందిస్తున్నారు.

వీరి ప్రయాణం నగరంలోని అనేక మహిళా సంఘాలకు స్ఫూర్తిగా మారింది.

క్యాంటీన్ నిర్వాహకురాలు వసంత తన సక్సెస్ జర్నీని పంచుకుంది.

ఈ అవకాశంతో నాకు, క్యాంటీన్ లో భాగస్వాములైన మహిళలకు ఆర్థిక భద్రత లభించింది. మా కాళ్లపై నిలబడగలిగాము అంటూ ఆనందం వ్యక్తం చేసింది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహకరించిన జీహెచ్ఎంసీకి వసంత కృతజ్ఞతలు తెలిపింది

# జియాగూడ స్లాటర్ హౌజ్ ఆధునికీకరణ పనులను సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలి

## పరిశుభ్రత కు పెద్ద పీట వేయాలి

## జియాగూడ స్లాటర్ హౌజ్ తనిఖీ సందర్భంగా జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశం



హైదరాబాద్, సెప్టెంబర్ 9, 2025:జియాగూడ స్లాటర్ హౌజ్ ఆధునికీకరణ పనులను సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలనీ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ప్రాజెక్ట్స్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

మంగళవారం జిహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ మంగళవారం కార్వాన్ సర్కిల్‌లోని జియాగూడ కమేళా స్లాటర్ హౌస్‌ను ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, చీఫ్ ఇంజనీర్ (మెయింటెనెన్స్) సహదేవ్ రత్నాకర్, చీఫ్ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ అబ్దుల్ వకీల్ లతో కలసి తనిఖీ చేశారు.

స్లాటర్ హౌస్ ఆధునికీకరణ కు ఇప్పటికే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినందున త్వరగా టెండర్లను పిలిచి

పనులను త్వరగా ప్రారంభం అయ్యేలా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు .

ప్రమాణాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల ఉండేలా చూడాలని కమిషనర్ ప్రాజెక్టు ఇంజినీర్లకు ఆదేశించారు.

పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ ప్రజారోగ్య రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

ప్రాంగణంలో పేరుకుపోయిన చెత్త, నిర్మాణ వ్యర్థాలు తక్షణమే తొలగించాలని, శుభ్రమైన వాతావరణం ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# రోగిని 5 కి.మీ.లు మోసిన హెల్త్ సూపర్‌వైజర్

ఒడిశాలో అధిక వర్షాలతో కొండచరియలు విరిగి పడి రోడ్లు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలోనే అనారోగ్యంతో బాధపడుతున్న ఓ మహిళను హెల్త్ సూపర్‌వైజర్ తన భుజాలపై మోసుకుంటూ అంబులెన్స్ వద్దకు చేర్చాడు. ఈ ఘటన మల్కన్‌గిరి జిల్లాలో చోటుచేసుకుంది. మైథిలి బ్లాక్ పరిధిలోని తులసి గ్రామానికి చెందిన మంగళ్‌దీ దురువా అనే మహిళ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఆ ప్రాంతంలోని రోడ్లు ధ్వంసమై వాహన రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ఆ మహిళను ఆస్పత్రికి తీసుకెళ్లడం కష్టంగా మారింది. ఆమె ఆరోగ్యం క్షీణించడంతో కుటుంబసభ్యులు అంబులెన్స్‌కు సమాచారమిచ్చారు. రహదారి దెబ్బతినడంతో అక్కడికి వాహనం చేరుకోలేకపోయింది. అయితే.. కుటుంబసభ్యులు ఓ కర్రకు వస్త్రం కట్టి అందులో ఆమెను మోసుకుంటూ తీసుకెళ్లారు. ఇది గమనించిన హెల్త్ సూపర్‌వైజర్ హరికృష్ణ సైతం వారికి అండగా నిలిచాడు. ఆ మహిళను 5 కిలోమీటర్ల మేర మోసుకుంటూ అంబులెన్స్ వద్దకు చేర్చాడు. అనంతరం అక్కడి నుంచి ప్రాథమిక ఆసుపత్రికి తీసుకెళ్లారు. హెల్త్ సూపర్‌వైజర్ చొరవను గ్రామస్థులు అభినందిస్తున్నారు.

## ఆగమ శాస్త్రం ప్రకారం ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులు.

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.
రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు ప్రారంభం.
పనుల పురోగతిపై సమీక్ష సమావేశం, అనంతరం వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న విప్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, కలెక్టర్, ఆలయ ఈవో.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాజన్న భక్తులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు మొదలు అయ్యాయని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం రోజున రాజన్న ఆలయ ఈవో ఛాంబర్ లో రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణ పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఎండోమెంట్ కమిషనర్ తో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఆలయ ఈవో రమాదేవి పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఆగమశాస్త్ర ఆధారంగా ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు శీఘ్ర దర్శనం, ఒక అల్లాదకరమైన వాతావరణం కనిపించేలా ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు.

రాజన్న ఆలయ విస్తరణ పనులను జూన్ 15వ తేదీన ప్రారంభం చేస్తామని గతంలో తెలిపినట్లుగానే యాదృచ్ఛికంగా అదేరోజు రాజన్న ఆజ్ఞతో పనులు ప్రారంభం అయ్యాయని తెలిపారు. శృంగేరి పీఠాధిపతుల సూచనలతో రాజన్న ఆలయాన్ని విస్తరణ చేపడుతున్నట్లు తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయం అభివృద్ధి టెండర్లు పిలిచామని, వీటిలో ఆలయ విస్తరణకు 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొదటి విడత కింద 76 కోట్ల రూపాయలతో పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి అని తెలిపారు. ఆలయంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి కైకరియా సేవలు, ఏకాంత, ఇతర సేవలు యధావిధిగా నిరంతరాయంగా కొనసాగుతాయని తెలిపారు.



ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు జరిగే సమయంలో వేములవాడ క్షేత్రంలో భీమేశ్వర ఆలయంలో భక్తులకు దర్శనం ఉండేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. రాజన్న ఆలయ పనులను సొంత ఇంటి నిర్మాణం చేస్తున్నట్లు భావించి పనులు చేయాలని, భీమేశ్వర ఆలయంలో ఇప్పటికే షేడ్స్ పనులు చివరి దశలో ఉన్నాయని, ఫ్లోరింగ్ పనులు త్వరలోనే ప్రారంభం చేసి పూర్తి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాజన్న ఆలయ ఈవో రమాదేవి, ఆలయ పురోహితులు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## శ్రీనగర్ స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్లో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు




**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 9 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్లో ప్రజా కవి ప్రజాసామ్యవాది మానవతావాది పద్మవిభూషణ్ శ్రీ కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని కాళోజిగారి చిత్రపటాన్ని పూలమాలతో అలంకరించి తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ కాళోజిగారు తెలంగాణ ప్రాంత విలువైన సాహిత్యపు ఆస్తి అని పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిదే అన్న కవి అంటూ అన్యాయాన్ని ఎదిరిస్తే నా గోడవకు సంతృప్తి, అన్యాయం అంతరిస్తే నా గోడవకు ముక్తి ప్రాప్తి, అన్యాయాన్ని ఎదిరించినోడే నాకు ఆరాధ్యుడని సూటిగా చెప్పిన మానవతావాది కాళోజిగారు అంటూ నిజాం నిరంకుశ పాలనలో అణిచివేయబడిన తెలంగాణ యాస, భాషలు నేడు పాఠ్యపుస్తకాలలో పాఠ్యంశాలుగా పొందుపరచి మన యాస, భాషలకు అద్భుతమైన గౌరవం తెచ్చుకున్నామని మన ప్రాంత మాండలికాలను యాసను బావితరాలకు అందించాలని తెలియజేస్తూ అందరికి తెలంగాణ భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ శ్రీమతి కొండా కృష్ణవేణి పాల్గొని మాట్లాడుతూ కాళోజి నారాయణరావు గారు తన జీవితకాలం ఎక్కడ అన్యాయం ఉన్నా అణచివేయబడుతున్న తాడిత, పీడిత ప్రజల పక్షాన నిలబడి సమాజంలోని సమకాలిన అంశాలను తన కవితలుగా తెలంగాణ యాస, భాషలలో చూపిస్తూ తెలంగాణ భాషా సౌందర్యాన్ని అందరికి అర్థమైయ్యేలాగా సామాజిక చ్కెతన్యాన్ని కలిగించిన ఉద్యమకవి అంటూ వారి సాహిత్య సేవను, పోరాటజీవితాన్ని, ప్రజాహితాన్ని తెలియజేస్తూ అందరికి తెలంగాణ భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు తెలంగాణ భాషా దినోత్సవ సందర్భంగా స్కూల్లో విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలను నిర్వహించి వాటిలో విజేతలుగా నిలిచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులను అందజేసి వారిలో తెలంగాణ భాష పట్ల, తెలంగాణ కవుల పట్ల గౌరవాన్ని, ఆసక్తిని పెంపొందింపజేస్తూ వారిలో ఉత్సహాన్ని నింపుతూ అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.వి.ఆర్.మురళీమోహన్, ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గోన్నారు




## గోదావరిలో మొసలి కలకలం: ప్రజలకు అధికారుల హెచ్చరిక

కొత్తగూడెం, సెప్టెంబర్ 9 బూర్గంపాడు మండలం నాగినేని ప్రోలు రెడ్డిపాలెం వద్ద గోదావరిలో సాయంత్రం మొసలి కనిపించడంతో కలకలం రేగింది. సారపాక బ్రిడ్జి కింద నీటిలో మొసలి కదలికలను స్థానికులు గుర్తించి, వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో అది వైరల్ అయింది. దీంతో ప్రజలు పెద్ద సంఖ్యలో మొసలిని చూడటానికి తరలివచ్చారు. అధికారులు గోదావరి నీటిలోకి దిగవద్దని ప్రజలను హెచ్చరించారు.

## ఖమ్మంలో ఫ్రేయర్ ఎనర్జీ సోలార్ ఎక్స్‌పీరియెన్స్ సెంటర్ ప్రారంభం




**ఖమ్మం సెప్టెంబర్ 09 (ప్రజాబలం బ్యూరో)** దేశంలో అగ్రగామి రూఫ్‌టాప్ సోలార్ సంస్థ ఫ్రేయర్ ఎనర్జీ ఖమ్మం నగరంలో తొలి సోలార్ ఎక్స్‌పీరియెన్స్ సెంటర్ ను ప్రారంభించింది. ఇప్పటివరకు సంస్థ తెలంగాణలో 3.2 మెగావాట్ల రూఫ్‌టాప్ సోలార్ ప్రాజెక్టులు అమలు చేసింది. అందులో 0.85 మెగావాట్లు ఖమ్మంలోనే ఉన్నాయి రాష్ట్ర ప్రభుత్వం 2030 నాటికి 12,000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్న నేపథ్యంలో, ఫ్రేయర్ ఎనర్జీ 2027 నాటికి తెలంగాణలో 15 మెగావాట్ల సామర్థ్యం సాధించేందుకు ప్రణాళికలు రూపొందించింది ఈ సెంటర్ ద్వారా ప్రజలు సోలార్ టెక్నాలజీని ప్రత్యక్షంగా చూసి, అర్థం చేసుకొని నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని సహ వ్యవస్థాపకురాలు రాధికా చౌదరి తెలిపారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా 100 మెగావాట్లకు పైగా రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలు అమలు చేసిన ఫ్రేయర్ ఎనర్జీ, త్వరలో మరిన్ని నగరాల్లో ఇలాంటి సెంటర్లను ఏర్పాటు చేయనుంది అన్నారు

## పాత డార్మెటరీ బ్లాకు కూలిన ఘటనలో విద్యార్థులు సురక్షితం:జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య

ప్రమాదం జరిగిన వెంటనే హుటాహుటిన లింగంపల్లి పాఠశాలకు చేరిన కలెక్టర్.
పాఠశాలలో చేపట్టిన ఎస్ డి ఆర్ హెచ్ బృందం సహాయక చర్యలను పర్యవేక్షణ.
రూ.7 కోట్లతో నూతన భవనం నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు.
ప్రమాదకరమైన భవనాల వైపు విద్యార్థులు వెళ్లకుండా కౌన్సిలింగ్.
అందుబాటులో ఉన్న సురక్షితమైన గదుల్లో తరగతులు, హాస్టల్ ఏర్పాటు.



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/మునిపల్లి మండలం లోని తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ స్కూల్ యొక్క పాత డార్మిటరీ బ్లాక్ , మంగళవారం మధ్యాహ్నం కూలిన ఘటనలో విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం లేదని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు.ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే హుటాహుటిన కలెక్టర్ లింగంపల్లి రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఎస్ డి ఆర్ హెచ్ బృందం చేపట్టిన సహాయక చర్యలను కలెక్టర్ పర్యవేక్షించారు. తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న మునిపల్లి మండలం, లింగంపల్లి గురుకుల పాఠశాలలో 1984లో నిర్మించిన పాత హాస్టల్ భవనంలో మంగళవారం మధ్యాహ్నం గోడ కూలిన ఘటన చోటుచేసుకుంది . విషయం తెలిసిన వెంటనే కలెక్టర్ ప్రావిణ్య హుటాహుటిన గురుకుల పాఠశాలకు చేరుకున్నారు. గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి నుండి ఇంటర్ వరకు సుమారు 601 మంది విద్యార్థులు చదువుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో విద్యార్థులంతా తరగతి గదిలో ఉండడంతో, పెద్ద ప్రమాదం తప్పిందన్నారు. ఆ సమయంలో హాస్టల్ భవనం పక్కగా వెళుతున్న ముగ్గురు విద్యార్థులు ఈ ఘటనలో స్వల్పంగా గాయాలయ్యాయని , వారికీ జహీరాబాద్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు,పాఠశాలలో ఎస్డిఆర్ఎఫ్ బృందం కూలిన మట్టి తొలగింపు మట్టి శిఖరాల కింద ఉన్న విద్యార్థుల ట్రంకు బాక్సులు వ్యక్తిగత సామాగ్రిని సురక్షితంగా బయటకు తీస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ప్రమాదకరమైన శిథిలావస్థకు చేరిన భవనాల వద్దకు వెళ్లకుండా కౌన్సిలింగ్ కౌన్సెలింగ్ నిర్వహించినట్లు తెలిపారు విద్యార్థులకు తాత్కాలికంగా వసతికి ఇలాంటి ఇబ్బందులు లేవని అందుబాటులో ఉన్న తరగతి గదులు మరియు హాస్టల్ గదుల్లో తాత్కాలిక వసతి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంజనీరింగ్ శాఖ (ఈ ఈ డబ్ల్యు ఐ డి సి) అధికారులు సంఘటనా స్థలంలో పాడైన భవనాలను కూల్చివేయడం , వినియోగించటానికి వీలుగా వుండే గదులకు తక్షణ మరమ్మతులు చేపట్టడం లాంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు . రాత్రి సమయంలో పనులు కొనసాగేందుకు తాత్కాలికంగా లైటింగ్ కూడా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. గురుకుల పాఠశాలకు నూతన హాస్టల్ భవన నిర్మాణం కోసం రూ .7 కోట్లతో ప్రభుత్వానికి ఆమోదం కోసం ప్రతి పనులకు సమర్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు . ప్రస్తుతం పాఠశాలల్లో పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని విద్యార్థుల భద్రతకు ఎలాంటి సమస్యలు లేవని అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.





## భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ ఈవీఎం గోడౌన్ తనిఖీ

భద్రాచలం, సెప్టెంబర్ 9 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మంగళవారం ఆర్డీవో కార్యాలయంలోని ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేశారు. ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశాల మేరకు ప్రతి నెలా జరిగే తనిఖీల్లో భాగంగా ఈ పరిశీలన జరిగింది. ఈవీఎంలు, వీవీప్యాట్‌లు భద్రపరిచిన గది, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించిన కలెక్టర్, గోడౌన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అధికారుల అనుమతి లేకుండా ఎవరినీ లోపలికి అనుమతించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సూపరింటెండెంట్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## క్యూలో కుప్పకూలిన వ్యక్తి

అశ్వారావుపేట, సెప్టెంబర్ 9 అశ్వారావుపేట మండలం గుమ్మడివల్లికి చెందిన రైతు సత్యనారాయణ, నారాయణపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వద్ద యూరియా కోసం తెల్లవారుజాము నుంచే క్యూలో నిల్చున్నాడు. అకస్మాత్తుగా సొమ్మసిల్లి పడిపోవడంతో తోటి రైతులు అతడిని ఆసుపత్రికి తరలించారు. మూడు ఎకరాలున్న రైతుకు కేవలం ఒక్క బస్తా యూరియా మాత్రమే ఇవ్వడంపై రైతులు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్థులు ఆన్లైన్ కోచింగ్ తరగతులను సద్వినియోగపరచుకోవాలి.

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.**

**బోయినపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో ఆన్లైన్ తరగతులను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి. సత్యంతో కలిసి ప్రారంభించిన కలెక్టర్.**







**బోయినపల్లి, ( ప్రజాబలం),** ఆన్లైన్ కోచింగ్ తరగతులను సద్వినియోగపరచుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బోయినపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో ఆన్ అకాడమీ ద్వారా ఆన్లైన్ తరగతులను స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే పిల్లలకు పోటీ పరీక్షలు రాసేందుకు ఆన్లైన్ తరగతుల ద్వారా మంచి శిక్షణ ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

ఆన్లైన్ తరగతులు దేశంలోని నిపుణులైన టీచర్లచే పిల్లలకు బోధన జరుగుతుందని, ఢిల్లీలో విద్యార్థులకు అందే శిక్షణ నేడు సాంకేతికతను వినియోగించుకొని మన సిరిసిల్ల జిల్లాలోని పిల్లలకు కూడా అందిస్తున్నామని అన్నారు.

ప్రతిరోజు కనీసం రెండు గంటల పాటు ఆన్లైన్ కోచింగ్ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థి జీవితంలో 10,11,12,వ తరగతులు మూడు సంవత్సరాలు చాలా కీలక సమయమని, దీనిని సద్వినియోగం చేసుకుంటే జీవితం బాగుంటుందని అన్నారు. ముఖ్యమైన పాఠ్యాంశాలలో బేసిక్స్ ఇంటర్లో ప్రారంభమవుతాయని అన్నారు.

విద్యార్థులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకొని వస్తే సత్వరమే పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం కల్పించిన ఆన్లైన్ తరగతులు శిక్షణ సౌకర్యం విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

ఆన్లైన్ తరగతులలో మన సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం ఉందని, ప్రతి విద్యార్థి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మోడల్ స్కూల్లో విద్యార్థులకు ఫ్యాన్లు లేవని తెలుపగా వెంటనే 50 ఫ్యాన్లు మంజూరు చేయవలసిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు పెద్దపిట్ట వేస్తూ పేదల విద్య కై నిరంతరం కృషి చేస్తూ పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో పిల్లలకు ఆన్లైన్ తరగతుల ద్వారా ప్రవేశ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందించేందుకు కలెక్టర్ ప్రత్యేక చూపారని అన్నారు. మోడల్ స్కూల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, బోయినపల్లి తాసిల్దార్, ఎంపీడీవో, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలియో చుక్కలు - ప్రతి చిన్నారికి, ప్రతి ఇంటికీ

## మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డాక్టర్ సి. ఉమా గౌరి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 9:**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డాక్టర్ సి. ఉమా గౌరి ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు మరియు సూపర్వైజర్లతో సమావేశం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా డాక్టర్ సి. ఉమా గౌరి మాట్లాడుతూ, పోలియో %-% సబ్ నేషనల్ ఇమ్యూనైజేషన్ డే అక్టోబర్ 12, 2025 (ఆదివారం)న జరగనున్నట్లు తెలిపారు. 0 నుండి 5 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ, నవజాత శిశువులు సహా, పోలియో చుక్కలు వేయబడతాయని వివరించారు. అక్టోబర్ 12న బూత్ డే యాక్టివిటీ కింద పోలియో బూత్‌లు ఏర్పాటు చేయబడతాయి. అనంతరం అక్టోబర్ 13 నుండి 15 వరకు ఇంటి-ఇంటి పోలియో కార్యక్రమం కొనసాగుతుంది.

ప్రయాణిస్తున్న వారికి సులభంగా పోలియో చుక్కలు అందించేందుకు బస్ స్టాప్‌లు, రైల్వే స్టేషన్లలో ప్రత్యేక బూత్‌లు కూడా ఏర్పాటు చేయబడతాయని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా ఆరోగ్య సిబ్బందికి ఆమె సూచిస్తూ, సంక్రమణ రహిత వ్యాధుల స్క్రీనింగ్ మరియు ఫాలోఅప్‌ను సకాలంలో పూర్తి చేయాలని, అలాగే క్షయవ్యాధి స్క్రీనింగ్ చేసి లబ్ధిదారుల వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.

తల్లిదండ్రులందరూ తమ పిల్లలను పోలియో చుక్కల కోసం సమీప ప్రభుత్వ ఆసుపత్రులు, అంగన్‌వాడి కేంద్రాలు, పాఠశాలలు, కమ్యూనిటీ హాల్స్, బస్ స్టాప్‌లు, రైల్వే స్టేషన్లు, టోల్ గేట్లు, ప్రధాన మార్కెట్ ప్రదేశాలు వంటి అందుబాటులో ఉన్న కేంద్రాలకు తప్పక తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డివిజన్ ఉప జిల్లా వైద్యాధికారి డాక్టర్ గీత, కీసర డివిజన్ ఉప జిల్లా వైద్యాధికారి డాక్టర్ సత్యవతి, జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ చంద్రకళ, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ కౌశిక్, డాక్టర్ మురారి పాల్గొన్నారుు

# ఉత్తమ ఉపాధ్యాయురాలు పుష్పలతకు సత్కారం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 9:**కాసిపేట మండలంలోని ముత్యంపల్లి పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయంగా పనిచేస్తున్న డి.పుష్పలత గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయినిగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య చేతుల మీదుగా అవార్డ్ ను అందుకున్నారు. మంగళవారం కాసిపేట మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముక్తవరపు వెంకటేశ్వర స్వామి పుష్పలతని అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి పని చేసే ఉపాధ్యాయులను విద్యాశాఖ గుర్తించి అవార్డు ఇవ్వడం అన్నది మంచి సంస్కృతి అని, ఉపాధ్యాయుల కృషిని గుర్తిస్తే మరింత ఉత్సాహంతో పని చేస్తారని సంతోషాన్ని వ్యక్త చేశారు. ఉత్తమ ఉపాధ్యాయురాలు పుష్పలతను కాసిపేట కాంప్లెక్స్ హెచ్ఎం సాంబ మూర్తి ,పాఠశాల ఉపాధ్యాయురాలు బండ శాంకరి, గోపాల్ రావు, జ్యోతి, మాధవి లత, తిరుపతి చంద్రశేఖర్ రెడ్డి లు అభినందించారు.

# సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు ఎంఎల్సి ఎవిఎన్ రెడ్డి









**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్9:**జన్మనిచ్చేది తల్లిదండ్రులు సమాజం పట్ల బాధ్యతగా ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని, తద్వారా సమాజ నిర్మాతలుగా నిలిచేది కూడా ఉపాధ్యాయులేనని ఎంఎల్సి ఎవిఎన్ రెడ్డి అన్నారు.

మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా గురుపూజ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఎంఎల్ సి ఎవిఎన్ రెడ్డి, ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా, జిల్లా విద్యాశాఖాధికారి విజయకుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్సి ఎవిఎన్ రెడ్డి మాట్లాడుతూ గురువులు ఎక్కడ గౌరవింపబడతారో అక్కడ సమాజ రూపకల్పన జరుగుతుందన్నారు. ఉత్తమ సమాజరూపకర్తలు గురువులేనన్నారు. ఏరంగంలోనైన ప్రతిభావంతులుగా రాణించాలంటే అందుకు కారణం గురువులేనన్నారు. గురువు యొక్క ప్రాముఖ్యతను అందరికి తెలియజేయడానికే ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటా మన్నారు. ఉపాధ్యాయ వృత్తి మీద సమాజం ఆధారపడి ఉంటుందని, విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దితేనే సమాజం బాగుంటుందని అన్నారు. ఎంతో మంది టీచర్ల భాగస్వామ్యంతోనే చాలా మంది ఉన్నతమైన పదవులలో ఉన్నారని అన్నారు. ఉపాధ్యాయుడంటే ఒక గ్రంధాలయమని, విద్యార్థిలోని నైపుణ్యాన్ని బయటికి తీసేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. మంచి చెప్పడమే కాకుండా తాము ఆచరిస్తూ ఆదర్శంగా నిలవాలని అన్నారు. విద్యతో పాటు వినయం, సంస్కారం, జ్ఞానాన్ని అందించాలన్నారు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా మాట్లాడుతూ విద్యా పరంగా రాష్ట్ర స్థాయిలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రత్యేక స్థానంలో ఉందని, అందుకు ఉపాధ్యాయులే కారణమని అన్నారు. జిల్లాలో సుమారుగా 500 స్కూల్స్ ఉన్నాయని అందులో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే తప్పనిసరిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. టీచర్స్ విద్యనందించడంతోపాటు డాటా ఎంట్రీ, ఎలక్షన్ విధులు ఇలా అనేక సందర్భాలలో అదనపు బాధ్యతలు నిర్వహిస్తూ తమ సేవలందిస్తారని అన్నారు. మీరు అందించే సేవలకు ధన్యవాదాలు తెలుపుతూ, మీ నుండి ఆశించేది నాణ్యమైన విద్య అందించడమేనని అదనపు కలెక్టర్ అన్నారు. గత సంవత్సరంలో పదవ తరగతిలో కొంతమంది విద్యార్థులు తెలుగు, ఇంగ్లీషు, మ్యాథ్స్ లో ఫెయిల్ అయ్యారని, ఈ సంవత్సరం అందురు విద్యార్థులు ఉత్తీర్ణులయ్యేలా కృషి చేయాలని టీచర్లకు సూచించారు. మారుతున్న టెక్నాలజీ ద్వారా వినూత్న పద్ధతులలో విద్యనందించాలని అన్నారు. ప్రభుత్వ బడుల బలోపేతం కోసం సమస్యలతోరండి పరిష్కారంతో వెళ్లండని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. పాఠశాలలలో మౌళిక వసతులు, అదనపు గదుల సమస్యలు ఏవైన తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ఉత్తమ ఉపాధ్యాయులకు అందించే అవార్డులు కొలమానం కాదని, టీచర్లందరు ఉత్సాహంగా విధులు నిర్వహిస్తూ పిల్లలను ఇన్ స్పైర్ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ ముందుగా అందరికి గురుపూజా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అత్యంత గౌరవ ప్రదమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని అదనపు కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను మెమోంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల హాస్టల్ గోడ కూలి ముగ్గురు విద్యార్థులకు స్వల్ప గాయాలు

## విషయం తెలిసిన వెంటనే తక్షణమే స్పందించిన మంత్రి



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 09 (ప్రజాబలం ) సంగారెడ్డి జిల్లా :** అందోల్ నియోజకవర్గం పరిధిలో గల మునిపల్లి, మండలం లింగంపల్లి, లోని, గురుకుల పాఠశాలలో హాస్టల్ గోడ కూలిన ఘటనలో ముగ్గురు, (3) విద్యార్థులు స్వల్ప గాయాల పాలైన, ఘటనపై విషయం తెలుసుకున్న తక్షణమే స్పందించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, తక్షణమే స్పందించి, ఈ ఘటన సమాచారం తెలుసుకున్న వెంటనే, ఘటన జరిగిన గురుకుల పాఠశాలను పరిశీలించాలని, జిల్లా కలెక్టర్ పి,ప్రావీణను, మంత్రి ఆదేశించారు, దురదృష్టవశాత్తు జరిగిన ఈ ఘటనలో, స్వల్ప గాయాలతో బయటపడిన విద్యార్థులను, తక్షణమే వైద్య చికిత్సను అందించాలని, గురుకుల విద్యాలయ ప్రిన్సిపాల్ ను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు....



# దళిత అంగన్వాడీ టీచర్‌పై గ్రామ పటేల్ వేధింపులు

ఆసిఫాబాద్, సెప్టెంబర్ 9(ఎ.ఎం.ఎస్): చిన్న బెండరలో దళిత అంగన్వాడీ టీచర్ ఇగురపు లక్ష్మిని గ్రామ పటేల్ మానసికంగా వేధిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. గ్రామ పటేల్ ఎన్నిక లక్కీ డ్రా పద్ధతిలో జరుగుతుందని, పటేల్ చెప్పినట్లు వినకపోతే గ్రామం నుండి వెలివేస్తారని, ఏ కార్యక్రమానికి హాజరవ్వాలన్నా డబ్బులు కట్టాలని నిబంధనలున్నాయని టీచర్ మీడియాకు కన్నీటితో తెలిపారు. దళితురాలు వండిన వంట పిల్లలకు తినిపిస్తారా అని గ్రామస్తులను భయపెడుతున్నారని, అంగన్వాడీ కేంద్రంలోకి పిల్లలను రానివ్వకుండా వారి భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని ఆమె ఆరోపించారు.

# వేములవాడ పట్టణంలో కుల సంఘ భవన నిర్మాణ లకు ప్రొసీడింగ్ కాపీలను అందించిన విప్ ఆది.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), మంగళవారం** రోజున వేములవాడ పట్టణంలోని 9,10,11,12, వార్డులలో పలుకుల సంఘ భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ప్రొసీడింగ్ కాపీలను ముఖ్యఅతిథిగా హాజరైన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కుల సంఘ నాయకులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా వేములవాడ పట్టణంలో పలుకుల సంఘ భవనాల నిర్మాణం కోసం పెద్ద ఎత్తున నిధులు అందజేస్తున్నామని, ఇప్పటివరకు 43 కుల సంఘాలకు 2 కోట్ల 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసి పోసిటింగ్ కాపీలను అందజేశామని తెలిపారు. కుల సంఘాలలో సమావేశాలు, పండుగలు నిర్వహించుకునే అవకాశం కలుగుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద అట్టడుగు ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. వేములవాడ పట్టణంలో ఇల్లు లేని వారికి మొదటి విడుతలో 400 పైచిలుకు ఇండ్లు మంజూరు చేశామని, ఇందులో సుమారు 300 ఇండ్లు బేస్మెంట్ దశ దాటి నిర్మాణంలో ఉన్నాయని, అడుగు స్థలం లేని వారికి కూడా ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం అభివృద్ధిని కేవలం రంగురంగుల బ్రోచర్లు, వీడియోలలో చూపించిందని, కానీ ప్రజా ప్రభుత్వం క్షేత్రస్థాయిలో అభివృద్ధి చేసి చూపెడుతుంది అన్నారు. వేములవాడ రాజన్న



ఆలయ అభివృద్ధి, రోడ్డు వెడల్పు పనులు ఇప్పటికే ప్రారంభం అయ్యాయని, మూల వాగు, రాజన్న గుడి చెరువులో మురికి నీరు చేరకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత ప్రభుత్వం ఎందుకు ఈ పనులు చేయలేదో ప్రజలే ప్రశ్నించాలన్నారు. కొందరు ఏం జరుగుతుందో తెలియక, పొంతన లేకుండా మాట్లాడుతున్నారని, వేములవాడ పట్టణంలో అభివృద్ధి కళ్ళకు కనిపిస్తుండగా ఒకరిద్దరికి మాత్రమే కనిపించడం లేదని వ్యాఖ్యానించారు.

మల్రిపల్లి రిజర్వాయర్, కలికోటి సూరమ్మ రిజర్వాయర్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, గ్రామాలు, పట్టణాలలో ప్రజల కనీస మౌలిక వసతుల కోసం నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. 52 సంవత్సరాలుగా ఎదురుచూసిన రోడ్డు వెడల్పు పనులు ప్రారంభమైనట్లు, పెరుగుతున్న వేములవాడ పట్టణ జనాభాకు అనుగుణంగా అభివృద్ధి కొనసాగుతుంది అన్నారు. వేములవాడ రాజన్న ఆలయానికి 33/11 కె.వి సబ్ స్టేషన్ మంజూరు చేయడమే కాకుండా, వేములవాడ నియోజకవర్గంలో ఇప్పటివరకు 11,33/11 కెవి సబ్ స్టేషన్లు, ఒక 132/32 కె.వి సబ్ స్టేషన్, ఒక 220 కేవీ సబ్ స్టేషన్ మంజూరు చేశామని తెలిపారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజల మద్దతు, ఆశీర్వాదం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, వేములవాడ పట్టణ పుర ప్రముఖులు, కార్యకర్తలు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.

## బీడీ కార్మికులందరికీ 4 వేల రూపాయల పెన్షన్ అందించాలి.

## బీడీ కంపెనీల దోపిడి అరికట్టాలి.

## సిఐటియు, బీడీ, సిగార్ వర్కర్స్ యూనియన్ డిమాండ్.




**బోయినపల్లి, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం దేశ పల్లి గ్రామంలో బీడీ కార్మికుల ఆధ్వర్యంలో బీడీ, సిగార్, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం లో సిఐటియు, బీడీ రంగం జిల్లా కార్యదర్శి సూరం పద్మ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, అలాగే కట్టప్ప లేకుండా కార్మికులందరికీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళ బీడీ కార్మికులకు 4000 రూపాయలు జీవన్భృతి ఇస్తామని ఎన్నికలలో ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ముఖ్యంగా బీడీ కంపెనీ ఏజమాన్యం మహిళా బీడీ కార్మికులకు 1000 బీడీలకు 800 రూపాయల వేతనం ఇవ్వాలని, అలాగే మైల బీడీ కార్మికుల నుంచి నెలవారి కోటగా కొన్ని బీడీ కంపెనీలు 1500, బీడీ కటింగు,2000, బీడీ కటింగ్ చేస్తూ మహిళా బీడీ కార్మికులకు తీవ్రంగా నష్టపరుస్తున్నారన్నారు. ప్రభుత్వం పిఎఫ్ తో సంబంధం లేకుండా పింఛన్ ఇవ్వాలని బీడీ కంపెనీలు నాణ్యమైన ఆకు, తంబాకు ఇవ్వాలని, ముఖ్యంగా మహిళ బీడీ కార్మికుల పిల్లలకు రావలసిన పెండింగ్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని , జిల్లా కేంద్రంలో వీరికి సంబంధించిన ఆసుపత్రి ఏర్పాటు చేయాలని, ఇల్లు లేని వారికి తక్షణమే గుర్తించి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, తదితర సమస్యలతో మహిళ బీడీ కార్మికులు ఎదుర్కొంటున్నారు కాబట్టి తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని పరిష్కరించాలని సిఐటి పక్షాన ఆమె డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పిడి రంగం సిఐటియు కార్యదర్శి సూరం పద్మ, జిల్లా బీడీ రంగం సిఐటి సభ్యురాలు గురజాల మమత, మండల సిఐటియు కన్వీనర్ గురజాల శ్రీధర్, రైతు సంఘం అధ్యక్షులు రామంచ అశోక్, మరియు బీడీ కార్మికుల గొండ జ్యోతి, గొండ అనిత, ఏడిగ జ్యోతి, ఇటిక్యాల నిర్మల, అత్యన సత్యలక్ష్మి, అత్యనా లచ్చవ్వ, అత్తిన జమున, గడ్డి తార తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

## చిన్నారుల ఆరోగ్య భద్రతపై కలెక్టర్ మను చౌదరి ఆదేశాలు



**ప్రజాబలం ప్రతినిధిమేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 9:**చిన్నారులకు ఇచ్చే బాలామృతం, పౌష్టికాహార సామాగ్రిని ఎక్స్పైరీ డేట్ పరిశీలించి జాగ్రత్తలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు.

మంగళవారం శామీర్ పేట్ మండలంలోని ఉప్పర్ పల్లిలోని అంగన్ వాడీ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తాతో కలిసి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ కేంద్రంలోని బాలామృతం ప్యాకెట్లను పరిశీలించి ఎక్స్పైరీ డేట్ చేక్ చేసి డేట్ ముగిసే లోపు వినియోగించుకోవాలని, అదనంగా ఉంటే వేరే కేంద్రాలకు ఇవ్వాలని జిల్లా సంక్షేమాధికారికి సూచించారు. వంటగదిని, వంటి సామాగ్రిని కలెక్టర్ పరిశీలించి,గర్భిణులకు, చిన్నారులకు ఏమి ఏమి భోజనం ఇస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అంగన్ వాడీ కేంద్రంలోని పిల్లలు ఆడుకునే ఆట వస్తులను పరిశీలించి, ఎండ తగలకుండా పైన షెడ్ ఏర్పాటు చేస్తే పిల్లలు ఆడుకుంటారని సూచించారు. కేంద్రంలో ఎంత మంది విద్యార్థుల, గర్భిణులు ఉన్నారని ఆరా తీసారు. పిల్లల ఆట వస్తులను పరిశీలించి ఇంకా ఏమైన అవసరమైతే ఏర్పాటు చేస్తామన్నారు. చిన్నారులతో ముచ్చటిస్తూ వారు చదివి వినిపించే ఆటలు, పాటలను కలెక్టర్ విన్నారు. గర్భిణులతో మాట్లాడుతూ భోజనం ఎలా ఉంటుందని, ఏ టైంకి భోజనం ఇస్తున్నారని ఆరా తీసారు. ఈ పర్యటనలో శామీర్ పేట్ తహసీల్దార్ యాదగిరిరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి శారద, తూంకుంట మున్సిపల్ కమీషనర్ జ్యోతి, అంగన్ వాడీ టీచర్లు, తదితరులు పాల్గొనారు

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు తప్పని తిప్పలు.

## విద్యా వ్యవస్థను సర్వనాశనం చేస్తున్న ముఖ్యమంత్రి.

## బి ఆర్ ఎస్ వి వేములవాడ నియోజకవర్గం నాయకుడు పోతు అనిల్ కుమార్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** మంగళవారం రోజున వేములవాడ నియోజకవర్గ బి ఆర్ ఎస్ వి నాయకుడు పోతు అనిల్ కుమార్ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరవ తరగతి నుండి బీటెక్, డాక్టర్ కోర్స్ చదివే విద్యార్థులు, ప్రతి ఒక్కరు ధర్నాలు, నిరసనలు వ్యక్తం చేస్తున్నారన్నారు.

వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం జేఎన్టీయూ విద్యార్థులు సోమవారం రోజున ధర్నా చేస్తే వారి హక్కుల కోసం,వారి మౌలిక వసతుల కోసం, ఫ్యాకాలిటీ కోసం ధర్నాలు చేస్తే వారిని అక్రమంగా అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదన్నారు.

రాజకీయ పార్టీల నాయకులు ధర్నాలు చేసిన, చదువుకునే విద్యార్థులు ధర్నాలు చేసిన, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అరెస్టు చేయడం, అక్రమ కేసులు బనాయించడం, అధికార కాంగ్రెస్ పార్టీ అహంకారానికి నిదర్శనం అని అన్నారు. గత ఎమ్మెల్యే అయిన, ప్రస్తుత ఎమ్మెల్యే అయిన ఇప్పటివరకు విద్యార్థుల కోసం పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కి విద్యార్థులతో మాట్లాడిన నాయకుడు నియోజకవర్గంలో ఉన్న పాపాన పోలేదని, మొట్టమొదటిసారిగా చల్మెడ లక్ష్మీనరసింహారావు పోలీస్ స్టేషన్కు వెళ్లి విద్యార్థులకు ధైర్యాన్ని నింపిన గొప్ప నాయకుడు చల్మెడ అని ఇప్పటివరకు రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం, కాంగ్రెస్ పార్టీ పాలనకు నిదర్శనం అని, విద్యార్థుల న్యాయమైన కోర్కెలను తీర్చకపోతే బి ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నాలు చేస్తామని, వెంటనే రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అగ్రహారం జేఎన్టీయూ కళాశాలను సందర్శించాలని, విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం ఆడుకుంటుందని, వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో ఎండి. పర్వేజ్ , రాకేష్, శివ సాయి, చెరుకు వంశీ పాల్గొన్నారు.

# మెగా లోక్అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి:

## బాలానగర్ సీఐ నర్సింహా రాజు




**కూకట్పల్లి (ప్రజాబలం) సెప్టెంబర్ 09:**సెప్టెంబర్ 13న నిర్వహించనున్న మెగా లోక్అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బాలానగర్ సీఐ నర్సింహా రాజు పిలుపునిచ్చారు. ఈ నెల 8వ నుంచి 13వ తేదీ వరకు లోక్అదాలత్ నిర్వహించబడుతుందని అన్నారు. లోక్అదాలత్ తో విలువైన సమయంతో పాటు డబ్బు ఆదా అవుతుందన్న విషయాన్ని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ రాజీయే రాజ మార్గమన్నారు.. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృదా చేసుకోవద్దన్నారు. న్యాయశాఖ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు సంభందిత పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందన్నారు. లోక్ అదాలత్ ద్వారా కొత్త జీవితాన్ని ప్రసాదించేందుకు న్యాయశాఖ పని చేస్తుందన్నారు. అధిక సంఖ్యలో రాజీపడదగిన క్రిమినల్, సివిల్, బ్యాంకులకు సంబంధించి కేసులను లోక్అదాలత్‌లో ఇరు పార్టీల అంగీకారంతో పరిష్కరించుకోవాల'ని సూచించారు.

# రాజన్న కోడెల పంపిణీ కోసం ఆన్లైన్లో దరఖాస్తుల స్వీకరణ. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.

## అవసరమైన ధ్రువీకరణ పత్రాలు వెంట తీసుకురావాలి.

## కోడెల కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న రైతులు తప్పనిసరిగా రావాలి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ఈనెల 14వ తేదీ ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు వేములవాడ తిప్పాపూర్ లోని రాజన్న గోశాలలో కోడెలను పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

చిన్న, సన్న కారు రైతులు ఆన్లైన్లో జిల్లా వెబ్సైట్లో దరఖాస్తు చేసుకున్న రైతులు ధ్రువీకరణ పత్రాలతో రావాలని కలెక్టర్ సూచించారు. అర్హులైన ఉమ్మడి కరీంనగర్, పరిసర జిల్లాలలోని చిన్న, సన్నకారు రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న కోడెలను పంపిణీ చేయనున్నామని స్పష్టం చేశారు.

అర్హులైన రైతులు పట్టాదారు పాసు బుక్, ఆధార్ కార్డు మొదలగు సంబంధిత ధ్రువపత్రాలతో వెబ్సైట్లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

జియో ట్యాగింగ్, వెబ్సైట్లో రైతుల వివరాలు నమోదు చేయడంతో కోడెలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, వాటి సంరక్షణను పరిశీలించవచ్చని కలెక్టర్ తెలిపారు. కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా, పక్కాగా చూసుకోవాలని సూచించారు.

## సైనిక్ స్కూల్లో తెలంగాణ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహణ

చొప్పదండి, సెప్టెంబర్ 9చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ స్కూల్లో మంగళవారం ప్రముఖ కవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ జి కాళహస్తి కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నారాయణరావును ప్రముఖ సంఘసంస్కర్తగా, తెలంగాణ వైతాళికుడిగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మురుగు కాలువలతో రహదారి పై బురద

నర్సంపేట, సెప్టెంబర్ 9వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం రేబల్లె గ్రామంలో పారిశుద్ధ్య పనులను పట్టించుకోకపోవడంతో రోడ్లు చెత్తాచెదారంతో నిండి ఉన్నాయి. సైడ్ కాలువలు తీయించకపోవడంతో నీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతోందని కాలనీ వాసులు తెలిపారు. వర్షాకాలంలో నీరు నిలిచి మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలుతున్నాయని, పంచాయతీ సిబ్బంది స్పందించి కాలువలు శుభ్రం చేసి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సాహిత్యం ద్వారా సమాజ మార్పుకు కృషి చేసిన ప్రజాకవి కాళోజీ నారాయణరావును స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు.

**భూపాలపల్లి ప్రజాబలం ప్రతినిధి**సాహిత్యం ద్వారా సమాజ మార్పుకు కృషి చేసిన ప్రజాకవి కాళోజీ నారాయణరావును స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు.

మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన కాళోజీ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కాళోజీ రచనలు ప్రజల్లో చైతన్యం నింపాయని, ఆయన జీవితం అందరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. తన కవిత్వం ద్వారా స్వరాష్ట్ర ఆకాంక్షను రగిలించి, తెలంగాణ ప్రజలను జాగృతం చేసిన మహాకవి కాళోజి నారాయణరావు జయంతిని రాష్ట్ర ప్రభుత్వం తెలుగు భాషా దినోత్సవంగా ప్రకటించినట్లు తెలిపారు.

తెలంగాణా భాషా దినోత్సవంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 9న నిర్వహించడం ద్వారా కాళోజి సాహిత్య సేవలను స్మరించుకోవడం గర్వకారణమని, కాళోజి కవిత్వంలో మన భాష, మన భూమి, మన సంస్కృతి ప్రతిబింబించాయని పేర్కొన్నారు. కాళోజి కవి మాత్రమే కాదని, సామాజిక చైతన్యానికి మార్గదర్శకులని కొనియాడారు.

కాళోజి చూపిన మార్గంలో సాగితే మన భాష, మన సంస్కృతి మరింత వెలుగొందుతాయని సూచించారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా మంగళవారం క్యాంప్ కార్యాలయం లో కాళోజీ నారాయణరావు చిత్రాటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, జిల్లా అధికారులు, తదితరులు

## గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు సమగ్ర ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.



**భూపాలపల్లి ప్రజాబలం ప్రతినిధి**గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు సమగ్ర ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.

మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో గోదావరి పుష్కరాలు నిర్వహణకు శాఖల వారిగా చేయాల్సిన ఏర్పాట్లుపై రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, అగ్నిమాపక, వైద్య, ఆర్టీసీ, విద్యుత్తు, ఉద్యాన,

ఆర్ అండ్ బి, మహిళా సంక్షేమ, జాతీయ రహదారులు, మత్స్య, దేవాదాయ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2027 సంవత్సరంలో జరుగనున్న గోదావరి పుష్కరాల సందర్భంగా లక్షలాది భక్తులు రానున్న నేపథ్యంలో అన్ని శాఖలు సమన్వయంతో ముందుగానే భక్తులకు చేపట్టాల్సిన సౌకర్యాలపై సమగ్ర కార్యచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.



భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, విద్యుత్, శానిటేషన్, వైద్య, రవాణా, భద్రత తదితర సౌకర్యాలను సమగ్రంగా కల్పించాల్సిన అవసరం ఉన్నందున రానున్న 3 రోజుల్లో చేపట్టాల్సిన పనులపై అంచనా నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ప్రత్యేకంగా ఘాట్ల వద్ద శుభ్రత, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, తాత్కాలిక వసతి గృహాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసే దిశగా తక్షణం శాఖల వారీగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**సెప్టెంబర్ 09, 2025 నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం నిర్మల్ జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా నిర్మల్ గ్రామీణ మండలం కొండాపూర్ సమీపంలోని చంద్రశేఖర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం పరిశీలించారు.

ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసే స్టాళ్లు, నూతన రేషన్ కార్డుల పంపిణీ, పలు పథకాల కింద ధ్రువీకరణ పత్రాల పంపిణీకి సంబంధించి, ఏర్పాట్లను ఆమె సమీక్షించారు. అదేవిధంగా స్టాల్స్, సీటింగ్, స్టేజ్, పార్కింగ్ వంటి అంశాలను పరిశీలించి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, నిర్దేశిత సమయానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, డీఆర్డీఓ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసీల్దార్లు రాజు, సంతోష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు



**సెప్టెంబర్ 09, 2025 నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** కలెక్టరేట్‌లో మంగళవారం ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ హాజరై కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాధారణ ప్రజల హృదయాలకు హత్తుకునేలా, తెలంగాణ యాసలో కవితలు రాసి ప్రజలను చైతన్యపరిచిన మహనీయుడు కాళోజీ అని కొనియాడారు. ఆయన కృషికి గుర్తింపుగా ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డు అందజేసిందని గుర్తుచేశారు. కాళోజీ పుట్టినరోజుని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించడం ద్వారా భావితరాలకు వారి గొప్పతనం చేరువవుతుందని అదనపు కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు నరసింహారెడ్డి, రమణ, శ్రీకాంత్ రెడ్డి, మోహన్ సింగ్, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



**భూపాలపల్లి ప్రజాబలం ప్రతినిధి:**ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.
అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ



**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 9 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ దగ్గర ఉండి డివిజన్లోని ఇంటింటి చెత్తను ట్రాక్టర్ కి ఎత్తించడం జరిగినది మరియు ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జవాన్ నాగరాజు పాషా నర్సిరెడ్డి భాస్కర్ బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య మరియు తదితరులు పాల్గొన్నా

## ముగ్గురు నిందితుల రిమాండ్




ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 09 : మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట పట్టణంలోని సత్యసాయి నగర్ కు చెందిన ఆవునూరి అక్షయ్ కుమార్,ఆవునూరి సంజయ్ కుమార్,ఆవునూరి విజయ్ అనే ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచి రిమాండుకు తరలించడం జరిగింది. నిందితుల్లో ఒకడైన ఆవునూరి అక్షయ్ కుమార్ అదే వాడలో ఉండే ఒక అమ్మాయిని ప్రేమ పేరుతో వేధిస్తూ వెంబడించేవాడు. బాధితురాలు గత ఏడాది నిందితుడు అక్షయ్ కుమార్ పై ఫిర్యాదు చేయగా కేసు నమోదు అయింది.కొద్దీ రోజుల తర్వాత కేసు రాజీ పడాలని బెదిరించగా మళ్ళీ పోలీసు స్టేషన్లో కేసు పెట్టింది.తనపై మళ్ళీ కేసు నమోదు చేయడం జరిగింది.బాధితురాలు పెట్టిన రెండు కేసులు రాజీ కావాలని చెప్పినా రాజీ కావడం లేదని తండ్రి కూతురును చంపితే కేసు ఉండదు అని భావించిన నిందితుడు నిన్న రాత్రి తన ఇద్దరు సోదరులతో కలిసి బైక్ పై బాధితురాలి ఇంటికి వెళ్లి నిందితులు వెంట తెచ్చుకున్న కర్రలతో బాధితురాలిని, అదేవిధంగా వాళ్ళ తండ్రి లకావత్ రవీందర్ ను కర్రలతో కొట్టి చంపే ప్రయత్నం చేయగా ఇంట్లో ఉన్న బాధితురాలి తల్లి కేకలు వేయడంతో నిందితులు అక్కడినుండి పరార్ అయ్యారు.ఇట్టి గొడవ విషయమై బాధితురాలు పిర్యాదు చేయగా ఎస్సై సురేష్ ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి నిందితులను పట్టుకొని కోర్టులో హాజరు పరచి రిమాండుకు తరలించడం జరిగిందని తెలిపారు.గత కొన్ని రోజులనుండి ఇట్టి కేసు లో నిందుతులు చిల్లరగా ప్రవర్తిస్తూ మధ్యానికి బానిసై బాధితురాలిని రొడ్డు మీద వెంబదించి వెక్కిలి చేష్టలు చేస్తూ ఏడిపించేవాడని తెలిసింది.ఇలాటి ప్రవర్తన ఎవరుచేసిన,రోడ్డుపై వెళ్ళే మహిళలు పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన చట్ట వ్యతిరేక చర్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడును పోలీస్ వారి ముఖ్య హెచ్చరికరాత్రివేళలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం,మద్యం మత్తులో చట్ట వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొనకుండా తల్లిదండ్రులు బాధ్యతగా చూసుకోవాలని తెలియ చేస్తున్నాము.

# నాలాలు, కుంటలు, చెరువులను కాపాడండనీ బి.ఆర్.ఎస్ మణికొండ డిమాండ్



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 9 సెప్టెంబర్ 2025**మంగళవారం రోజున భారత రాష్ట్ర సమితి మణికొండ మునిసిపాలిటీ పరిధిలోని ముస్కిం చెరువు తదితర ప్రాంతాలకు స్థానికుల కోరిక మేరకు స్థానిక నాయకులు కలసి కట్టుగా ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం వెళ్ళిన సందర్భముగా తేలిన విషయం జగమెరిగిన సత్యం కాగా, ప్రభుత్వ ఆస్తులను, నీటి వనరుల సంరక్షణకు మరియు ప్రకృతి నుంచి సంభవించే విపత్తుల నుంచి ప్రజలను, ప్రజల ఆస్తు పాస్తులను కాపాడే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక చట్టం ద్వారా హైడ్రా అనే సంస్థను నెలకొల్పడం సంతోష పడవలసిన విషయం కాగా, ఈ మధ్యకాలంలో కామారెడ్డి లో జరిగిన ప్రకృతి విపత్తు ఇప్పటికీ ప్రజల కనుల ముందే కన బడుతూ ఉన్నది. అట్లాంటి విపత్తు గనుక మణికొండ పురపాలక సంఘ పరిధిలో తలెత్తుతే మణికొండ పరిస్థితి ఒకసారి ఆలోచించ వలసిన అవసరం చాలా ఉన్నది. కామారెడ్డిలో వరద నీరు పోవడానికి అవకాశం ఉన్న కారణంగా ప్రాణ నష్టం జరగలేదు. కానీ మణికొండ పురపాలక సంఘం పరిధిలో మరియు సమీపంలో ఉన్న గొలుసు కట్టు చెరువు లైనటువంటి ముష్కిం చెరువు, ఖాజాగూడా చెరువు, భగీరథ చెరువు, మణికొండ ఎల్లమ్మ చెరువు, నిక్నాంపూర్ చిన్న చెరువు మరియు పెద్ద చెరువులని వీటితో పాటు బుల్కాపూర్ నాలా మరియు పందెంవాగు నాలాలను పూర్తి స్థాయిలో పునరుద్ధరించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఇప్పటికే బుల్కాపూర్ నాలా పలుచోట్ల అన్యాక్రాంతమైనది. ముష్కిన్ చెరువు పరిసర ప్రాంతాలలో బహుళ అంతస్తు సముదాయాలు వెలుస్తుండడం మరియు జొన్నగుట్ట ద్వారా సహజ సిద్ధంగా పారే వర్షపు నీరు, వరద నీరు మరియు కాజాగూడా చెరువు నుంచి ముస్కిం చెరువు లోకి పారే నీటి కాలువను సహజ సిద్ధంగా పారకుండా కట్టడి చేసి మరి బహుళ అంతస్తు సముదాయాలకు సంబంధించిన మురికి నీటిని బుల్కాపూర్ నాలాలో కలపడమే కాకుండా ముష్కిం చెరువు వైపు మళ్లించడం వంటి చర్యలు బిల్డర్లు ప్రకృతికి చేస్తున్న ద్రోహంగా అభివర్ణించవచ్చు. ఇక అపర్ణ జినోన్ బిల్డర్ సంస్థ 100 ఫీట్ల రోడ్డు పేరుతో టీ.జీ.ఐ.ఐ.సీ హద్దు రాళ్ళను సైతం చెరిపేసి బఫర్ జోన్ ను మొత్తంగా రోడ్డు పేరు అన్యాక్రాంతం చేసుకున్న విధానం కన్నులకు కట్టినట్టు కనబడినను సదరు అధికారులు స్పందించడం లేదు. ముష్కిన్ చెరువును కాపాడడంలో హెచ్.ఎం.డి.ఏ వారు పూర్తిగా విఫలమయ్యారు. కంచే చేను మేసినట్టుగా చెరువులు కాపాడాల్సిన వారు చేరువూలను పరిరక్షించే చర్యలు చేపట్టకుండా చుట్టుపక్కల ఉన్న బిల్డర్లు అందరికీ వారి స్వలాభం కొరకు చెరువులను మురికి నీటితో నింపే ప్రయత్నం చేస్తున్నారు. కావున ప్రభుత్వం లోని పై అధికారులు తక్షణమే స్పందించి బిల్డర్లకు ఎన్.ఓ.సీ లిచ్చిన ఇరిగేషన్ అధికారులపై పర్మిషన్లు ఇచ్చిన హెచ్.ఎం.డి.ఏ అధికారులపై ఎంక్వైరీలు వేసి తగిన చర్యలు చేపట్టాలనీ అట్లాగే హైదరాబాదు బుల్కాపూర్ నాలాను మరియు ఖాజాగూడా నుంచి ముస్కిం చెరువుకి పారే నాలలను పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని బి.ఆర్.ఎస్ పార్టీ స్థానిక నాయకులు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, కిరణ్ యాలాల, గోరుకంటి విఠల్, బొడ్డు శ్రీధర్, మొహమ్మద్ ఆరిఫ్, సుమనళిని, బాబు రావు, మహేందర్, తిరుపతి, దేవి తది తరులు డిమాండ్ చేస్తున్నారు.







# కాళోజి ఆశయాలు భవిష్యత్ తరాలకు ఆదర్శం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 9:**ప్రజల కోసం నిత్యం పరితపించిన కవితామూర్తి కాళోజి ఆశయాలు భవిష్యత్ తరాలకు ఆదర్శమని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు.

మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధర్యంలో ఏర్పాటు చేసిన కాళోజీ జయంతిని పురస్కరించుకొని కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ కలెక్టరు మాట్లాడుతూ తెలంగాణ మాండలికానికి నిలువుటెత్తు నిదర్శనం కాళోజీ అని అన్నారు. పుట్టుక నీది, చావు నీది బతుకంతా దేశానిది అన్న కాళోజి మాటలు అందరికి ఆదర్శమని అన్నారు. తెలంగాణ ప్రజల కోసం తన కలం ద్వారా తెలంగాణ భాష, యాస ఎంత మంచిగుంటుందో రాసి మరీ చూపించారని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాషను భవిష్యత్ తరాల వారికి అందించడానికి ప్రతి ఒక్కరు పాటుపడాలి ప్రిన్సిపల్ సిహెచ్.మంగ



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 09 :** తెలుగు భాషను భవిష్యత్ తరాల వారికి అందించడానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని మహాత్మ జ్యోతిబాపూలే కళాశాల పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్.మంగ పేర్కొన్నారు. మంగళవారం ప్రజాకవి కాళోజి జయంతి వేడుకలను పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం తెలుగు ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముందుగా విద్యార్థులు తెలంగాణ యాస భాషను ఏ విధంగా ఉపయోగిస్తున్నా రో సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు,జానపదాల ద్వారా తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ మంగ మాట్లాడుతూ కాళోజీ మన ముందు లేకున్నా 100 సంవత్సరాలుగా అతని గుర్తుంచుకుంటూ అతను అందించిన తెలుగు చరిత్రను ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 9న ఒక కార్యక్రమాన్ని నిర్వహించుకొని ఆయనకు నివాళులర్పించడం జరుగుతుందన్నారు. తెలుగు భాష మన ఆత్మ గౌరవం మన సాంప్రదాయం అలాగే తెలంగాణ యాస భాష కోసం అతను చేసిన త్యాగాలు అజరామరం అన్నారు. ఇప్పటికీ ఆయన చూపిన దారిలోనే ప్రస్తుత కవులు కూడా నడవడం చాలా గొప్ప విషయం అన్నారు. ప్రస్తుతరణంలో తెలుగు భాష కరవై పోతుందేమో అనుకుంటున్న తరుణంలో నేటి విద్యార్థులంతా కూడా ఎంతో తెలుగు భాషపట్ల వారికున్న కోరిక కచ్చితంగా నెరవేరడంతో పాటు రాబోయే తరాల వారికి కూడా అందిస్తారేమోనన్న ఆశ పుడుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు తెలంగాణ భాష, తెలంగాణ యాస భాష పట్ల వ్యత్యాసాన్ని వివరించారు. తెలుగు భాష మన ఆత్మ, మన గౌరవం,మన సంస్కృతి ప్రతిబింబం అన్నారు. తెలుగు భాషలో మన చరిత్ర, సాహిత్యం,కవిత్వం, సుభాషితాలు అన్నీ సజీవంగా ఉన్నాయన్నారు. విద్యార్థులు తమ మాతృభాష పట్ల గర్వపడుతూ,దాన్ని సంరక్షించు కోవాలని పిలుపునిచ్చారు. భాష లేకుండా జాతి నిలవదు అని అందుకే ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో భాషా పట్ల ప్రేమను,గౌరవాన్ని పెంపొందిస్తాయన్నారు. భవిష్యత్ తరాలు తెలుగు భాషపై గర్వపడేలా మా మహాత్మా జ్యోతిబాపూలే గురుకులంలో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ తిరుమల్,తెలుగు అధ్యాపకులు మహేందర్, భూమన్న,లావణ్య ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వృత్తి శిక్షణ కోర్సులలో శిక్షణ పొందిన మహిళలకు రాత పరీక్ష



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 9:**మందమర్రి ఏరియాలో సింగరేణి సేవ సమితి ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో వృత్తి శిక్షణ కోర్సులలో శిక్షణ పొందిన మహిళలకు ఏరియా ఎస్ ఓ టు జి ఎం విజయ ప్రసాద్ మరియు పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ అధ్యక్షతన మందమర్రిలోని సి ఈ ఆర్ క్లబ్బులో 344 మంది టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్ కోర్సులకు రాత పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షణ తర్వాత స్వయం ఉపాధి మార్గాలను అన్వేషించాలని సూచించారు. సింగరేణి యాజమాన్యం సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని ఇంకా అనేక కార్యక్రమాలను కూడా నూతనంగా చేపడుతుందని అన్నారు. మహిళలు, యువతులు,ఇట్టి అవకాశాలను వినియోగించుకొని స్వయం ఉపాధి సంపాదించుకొని మీ కుటుంబాలకు మార్గదర్శకంగా నిలబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, సీనియర్ పి.ఓ శంకర్, జె.అనసూయ రీజినల్ ఆఫీసర్ ఖాది విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డ్ , సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ హైదరాబాద్ శివకుమార్, మందమర్రి సేవా సమితి ఫ్యాకల్టీ లు పాల్గొన్నారు.



# ప్రాణహిత కాలనీలో సెల్ టవర్ నిర్మాణం నిలిపి వేయండి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 9:**మందమర్రి పట్టణంలోని ప్రాణహిత కాలనీ ( షిర్కె) లో నిర్మిస్తున్న ఎయిర్ టెల్ టవర్ నిర్మాణం ఆపాలని కాలనీ వాసులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కాలనీ కి దగ్గర గా ఉన్నా సోలార్ ప్రాజెక్టు వల్ల కాలనీ వాసులు వేడికి ఇబ్బంది పడుతున్నారని, ఇప్పుడు కాలనీకి అతి దగ్గరగా సెల్ టవర్ నిర్మించడం వల్ల, పిల్లలు రేడియేషన్ కి గురి కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఇప్పటికే ఏరియా జిఎం కి విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని అన్నారు. ఈ టవర్ నిర్మాణం గురించి తమకు ఏలాంటి సమాచారం లేదని మున్సిపల్ అధికారులు అంటున్నారని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. కాలనీ కి దూరంగా ఈ నిర్మాణాన్ని చేపట్టాలని కోరుతున్నారు.

## సిఎస్ఆర్ నిధులతో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన

## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ






**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 9 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, దామోదర్ రాజనర్సింహ, అందోల్ లోని బాలికల పాలిటెక్నిక్ కాలేజీలో, మైలాన్ %ఽ% వయాట్రీస్ ఫార్మసూయటికాల్ ఆధ్వర్యంలో, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ( సి ఎస్ ఆర్ ) క్రింద విద్యార్థులకు అవసరమైన, మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా( కేజీబీవీ ) పుల్కల్ విద్యార్థులకు రూ, 55,17,507/-అందోల్ లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు, రూ, 31,66,565/- బస్వాపూర్ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీ విద్యార్థులకు, 3,26,299/- అందోల్ లోని బాలికల పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థులకు,రూ,43,77,884/- ( కేజీబీవీ ) అందోల్ విద్యార్థులకు, రూ, 14,34,012/- రూపాయల విలువైన ఆర్ ఓ వాటర్ ప్లాంట్స్, జిరాక్స్ యంత్రాలు, క్లాస్ రూమ్స్, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్స్, ప్రిన్సిపల్,స్టాఫ్ రూమ్స్, ఫర్నిచర్( టేబుల్స్ చైర్స్ ) రిఫ్రిజిరేటర్స్, మిక్సర్ గ్రైండర్స్, గ్యాస్ స్టవ్స్,ల్యాప్ ట్యాప్స్, హెల్త్ కిట్స్, వాటర్ హీటర్లు, ఫ్యాన్స్, సీసీ కెమెరాలు, కంప్యూటర్స్, హాస్టల్స్ బెడ్స్, ఏసీలు, లేజర్ ప్రింట్స్, బెడ్ షీట్స్, క్యాట్స్ లాంటి, మొదలైన విలువైన, విద్యార్థులకు, అవసరమైన మౌలిక సదుపాయాలను (సిఎస్ఆర్) నిధులతో, 1, కోటి 48, లక్షల,22, వేల 767, రూపాయలతో కొనుగోలు చేసిన వస్తువులను మంత్రి దామోదర్ రాజనర్సింహ అందించారు, ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్డీవో పాండు, మైలాన్ కంపెనీ ప్రతినిధులు, అనీష్ వర్గీస్, మిచెల్ డొమెనిక, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యా సంస్థలకు చెందిన ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు....

## మందమర్రిలో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 9:**ప్రజా కవి కాళోజీ 111వ జయంతి ఉత్సవాన్ని (తెలంగాణ తెలుగు భాష దినోత్సవం) పురపాలక సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ టి రాజలింగు కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ టి రాజలింగు మాట్లాడుతూ తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్యపరిచి, సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజాకవి కాళోజి అని ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం పద్మవిభూషణ్ బిరుదు తో గౌరవించిందన్నారు. కాళోజి జీవితం అందరికి స్ఫూర్తిదాయకమని ఆయన సాహిత్యం ఉద్యమ సాధనలో స్ఫూర్తిని నింపిందని, అన్నివేళలా ఆదర్శం అని అన్నారు. కాళోజీ కి నివాళులు అర్పించిన వారిలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. సుమతి, మేనేజర్ టి. రాజేశ్వరి, రెవిన్యూ ఆఫీసర్ పి. కృష్ణ ప్రసాద్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఎం. తిరుపతమ్మ, టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీర్లు ఏం. మనోజ్ కుమార్, బుఖ్య రాజ్ కుమార్, ఏ సాయి నిఖిల్, సీనియర్ అసిస్టెంట్ ఏ. రాణి, జూనియర్ అసిస్టెంట్లు ఈ. వసంత్, ఎస్. పూర్ణచందర్, డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బి. శ్యాంబాబు, సిస్టం మేనేజర్ ఏ. శిరీష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఏం. గోపికృష్ణ తదితర మున్సిపల్ కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు

## సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం:

మానకొండూరు, సెప్టెంబర్ 9మానకొండూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిరుపేదలకు సీఎం రిలీఫ్ చెక్కులు, కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అందజేశారు. వైద్యపరమైన ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అర్హత ఆధారంగా పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### మంత్రి సీతక్క చేతుల మీదుగా ములుగులో

### రోడ్ల విస్తరణ పనులు ప్రారంభం

ములుగు, సెప్టెంబర్ 9 ములుగు జిల్లా కేంద్రంలో మదనపల్లి క్రాస్ రోడ్ వరకు రోడ్ల విస్తరణ, డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులను రాష్ట్ర మంత్రి దనసరి సీతక్క మంగళవారం నాడు ప్రారంభించారు. ఈ పనుల ద్వారా జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సమస్యలు తీరడంతో పాటు, పట్టణ సౌందర్యం కూడా పెరుగుతుందని మంత్రి తెలిపారు. ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఆమె హామీ ఇచ్చారు.

## లక్షెటిపేట కోర్టు న్యాయవాదులు విధులను బహిష్కరణ




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09 :** మేడ్చల్ కోర్ట్ బార్ అసోసియేషన్ మెంబెర్ అయిన న్యాయవాది సురేష్ పై జరిగిన దాడికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా నాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు,దాడికి గురైన నాయవాదికి సంఘీభావం తెలియజేస్తూ లక్షెట్టిపేట న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. న్యాయవాది రక్షణ చట్టం కోసం డిమాండ్ చేస్తూ న్యాయవాదుల ఐక్యతను కనపరచి రోడ్డుపైకి వచ్చి నినదించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమిరెడ్డి సత్యన్న,జెనెరల్ సెక్రటరీ ఎస్ ప్రదీప్ కుమార్,ఉపాధ్యక్షుడు నలిని కాంత్,ఎజిపి సత్యం న్యాయవాది పద్మ సీనియర్ న్యాయవాదులు రాజేశ్వరరావు,కారుకూరి సురేందర్,అక్కల శ్రీధర్, గడికొప్పుల కిరణ్ గాండ్ల సత్యనారాయణ,పాల్సన్, రెడ్డిమల్ల ప్రకాశం మల్లికార్జున్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఉద్యమమే ఊపిరిగా జీవించిన ఉద్యమ గొంతుక కాళోజీ

## -మందమర్రి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 9:**ఉద్యమమే ఊపిరిగా జీవించిన ఉద్యమకారుడు కాళోజీ మందమర్రి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ అన్నారు. మందమర్రి ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో మంగళవారం ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మందమర్రి ఏరియా జి. ఎం ఎన్ రాధాకృష్ణ పూలమాలవేసి జయంతి ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాకవి కాళోజీ నారాయణరావు సెప్టెంబరు 9, 1914 – లో జన్మించారని అన్నారు. "కాళోజీ నారాయణరావు లేదా కాళోజీ లేదా కాళన్న"గా సుపరిచితులనీ. అతను తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం యొక్క ప్రతిధ్వనిగా ఉన్నాడన్నారు. కాళోజీ రాజకీయ సాంఘిక చైతన్యాల సమాహారం. కవిత్వం వ్రాసిన ప్రజాకవి. హక్కులడిగిన ప్రజల మనిషి. ఉద్యమం నడిపిన ప్రజావాదిగా నిలిచిన మహోన్నత వ్యక్తి అని తెలిపారు. తెలంగాణ జీవిత చలనశీలి కాళోజి. పుట్టుక, చావులు కాకుండా బతుకంతా తెలంగాణ కిచ్చిన మహనీయుడనీ కొనియాడారు. తెలంగాణ వైతాళికుడు కాళోజి. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా అతను తన కలం ఎత్తాడన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడుగా, తెలంగాణా ఉద్యమకారుడుగా.అతను 1992లో భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్ పొందాడన్నారు. కాళోజీ తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ, కన్నడ, ఇంగ్లీషు భాషల్లో రచయితగా



ప్రఖ్యాతిగాంచాడనీ. రాజకీయ వ్యంగ్య కవిత్వం వ్రాయడంలో కాళోజీ దిట్ట అని పేర్కొన్నారు. 'నా గొడవ' పేరిట సమకాలీన సామాజిక సమస్యలపై నిర్మొహమాటంగా, నిక్కచ్చిగా, కటువుగా స్పందిస్తూ పాలకులపై అక్షరాయుధాలను సంధించి ప్రజాకవిగా కీర్తిగడించాడన్నారు. తెలంగాణ ప్రజల ఆర్తి, ఆవేదన, ఆగ్రహం అతను గేయాల్లో రూపుకడతాయనీ బీజాపూర్ నుంచి వరంగల్ జిల్లాకు తరలివచ్చిన కాళోజీ కుటుంబం మడికొండలో స్థిరపడిందని అన్నారు. తెలంగాణ తొలిపొద్దు కాళోజీ. 'అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి–అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి. అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు' అని సగర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని అన్నారు. అదేవిధంగా మందమర్రి ఏరియాలో ఎల్లప్పుడూ రక్షణతో కూడిన ఉత్పత్తి దిశగా సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు. జి.ఎం విజయ ప్రసాద్, ఏ.ఐ.టీ.యూ.సీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, సీ.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షులు రవి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, జి.ఎం కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఒకటో వార్డులో అప్పుడే బాగుండే కార్యక్రమం




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 9:**మందమర్రి పట్టణంలోని ఒకటో వార్డులో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అప్పుడే బాగుండే కార్యక్రమాన్ని ఇంటింటా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకటో వార్డు అధ్యక్షులు ఎం.డి అబ్బాస్ ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకొన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయలేదని దుయ్యబట్టారు. ఎక్కడికి వెళ్లినా బిఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలనే బాగుండేదని ప్రజలు అంటున్నారని మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. రెండేళ్ళ కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పించలేదని విమర్శించారు. ఈకార్యక్రమంలో బి. ఆర్.ఎస్ నాయకులు డాక్టర్ వి. నర్సయ్య ఎండి కలీం పాషా, కుసుమ విజయ, చిప్పకుర్తి సరోజన, అఖిలేష్ పాండే, దామెర శేఖర్, పుప్పాల సత్యనారాయణ, సాయి, పరకాల లక్ష్మి, రామటెంకి అమ్మాయక్క, ఎం.డి హసీనా, సమ్మక్క లు పాల్గొన్నారు.

## వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల

## విద్యార్థులకు ఆరోగ్య పరీక్షల నిర్వహణ.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** మంగళవారం రోజున వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఆరోగ్య శాఖ ఆర్ బి ఎస్ కే, ( రాష్ట్రీయ బాల్ స్వాస్థ కార్యక్రమం ) ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షల్లో భాగంగా విద్యార్థుల ఎత్తు, బరువు, రక్తహీమోగ్లోబిన్ ( హెచ్ బి ) తదితర పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులలో ఎవరైనా ఆరోగ్య సమస్యలు లేదా లోపాలు గమనించిన పక్షంలో వారిని వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ఆన్లైన్ ద్వారా రిఫర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. లహరిక మెడికల్ ఆఫీసర్, డాక్టర్ పి. పెరుమాళ్ మెడికల్ ఆఫీసర్, మహమ్మద్ గౌస్ ఫార్మసిస్ట్, సౌజన్య ఏఎన్ఎం, శిరీష ఆశ వర్కర్, మొదలగువారు విద్యార్థుల ఆరోగ్య పరీక్షలలో సేవలందించారు.

ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్. శరత్ కుమార్ పర్యవేక్షించారు. లెక్చరర్స్ అంజయ్య, శేఖర్, లత, సంతోష్, స్వప్న, దేవయ్య, రవీందర్, మూర్తి, వెంకటేశ్వర్లు, మహేందర్ రెడ్డి, అశోక్, జ్యోతి, గోపి తదితరులు పాల్గొన్నారు.

# విద్య రంగ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09** : రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యార్థం సకల సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని భీమారం మండలం కాజీపల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు పట్టిక,మధ్యాహ్న భోజనం నాణ్యత,పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...విద్య రంగా అభివృద్ధి దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని,ఈ నేపథ్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాలలో సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని,వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.దాంపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నిబంధనల ప్రకారం నిర్దేశిత విస్తీర్ణంలో ఇంటిని నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, బిల్లుల చెల్లింపులు సులభతరం అవుతాయని తెలిపారు.గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.అంగన్వాడి పరిధిలో గర్భిణులు,బాలింతలు, పిల్లల సంక్షేమం కొరకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని సకాలంలో లబ్ధిదారులకు అందించాలని తెలిపారు. పిల్లల శారీరక,మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ లోపం ఉన్న పిల్లలను గుర్తించి సాధారణ స్థితికి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటు కొరకు స్థల పరిశీలన చేసినట్లు తెలిపారు.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, తరగతి గదులు, వంటశాల, వంట సామాగ్రి భద్రపరచు గది, పరిసరాలను పరిశీలించారు. 6వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు.కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి విద్య అందించడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో విద్యార్థుల సంఖ్య పెంపొందించేందుకు కృషి చేయాలని తెలిపారు. అనంతరం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల,కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించి,వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని తెలిపారు.కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్మిస్తున్న ఇంటర్మీడియట్ అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి పనులను వేగవంతం చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజల సౌకర్యార్థం వైద్య సేవలను వేగంగా,మరింత మెరుగ్గా అందించేందుకు ప్రభుత్వం ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సతీష్ రెడ్డి, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మణికొండలో బాల్బడ్మింటన్ ఆట నేషనల్స్ పోటీల ప్రాక్టీస్.



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 9 సెప్టెంబర్ 2025**తమిళనాడు దుండిగల్ లో 2025 సెప్టెంబర్ 25 గురువారం మొదలుకొని 28 ఆదివారం రోజు వరకు తలపెట్టిన ఆల్ ఇండియా బాల్బడ్మింటన్ నేషనల్స్ పోటీలకు పలు మార్లు గోల్డ్ మెడల్స్ సాధించి ఘనత వహించిన భారత దేశ రైల్వేస్ టీం ప్రస్తుత తరుణంలో ఇట్టి పోటీలలో పాల్గొనడం విశేషం కాగా వారికి భారత దేశ రైల్వేస్ టీం కోచ్ శశీ కుమార్ ఆద్వర్యంలో 19 మంది ఆటగాల్లకు మంగళవారం రోజున మణికొండ మునిసిపాలిటీ పరిధిలోని అల్కాపూర్ రోడ్డు నంబర్ 30 లో గల ప్రొఫెసర్ జయశంకర్ పార్కులో ఆట ప్రాక్టీస్ చేయడానికి మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారి సంపూర్ణ మద్దతు తెలుపడం తత్పర్యంతం వారి ఆట ప్రాక్టీసును కే.పీ.హెచ్.బి అధ్యక్షుడు నారాయణ రావు అంపైరింగ్ చేయడం ద్వారా ఆటను తన్మయత్వంతో చూసిన వారిలో తెలంగాణ రాష్ట్ర బాల్బడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వీ. రమణ, మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన సలహాదారుడు అందె లక్ష్మణ్ రావు, స్థానిక ఏం..బి.బి.ఏ అధ్యక్షుడు రామ మోహన రావు, ప్రధాన కార్యదర్శి వి. శ్రీనివాస్, కోశద్యక్షుడు హరనాథ్ రెడ్డి, రమేశ్, రామిరెడ్డి, టీ. శ్రీనివాస్ రావు, జి.ఎన్ శాస్త్రి, సీనియర్ క్రీడాకారులు, అలకాపూర్ టవున్షిప్ పెద్దలు, పిల్లలు, స్థానిక వాస్తవ్యులు తది తరులు ఆనంద బరితులైనారు.



## మల్కపేట రిజర్వాయర్ లోకి నీటి విడుదల.

### రెండు పంపులు ఆన్ చేసి నీటిని విడుదల చేసిన అధికారులు.

### నీరు విడుదలతో హర్షం వ్యక్తం చేసిన రైతులు.



**కోనరావుపేట, ( ప్రజాబలం),** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలోని మల్కపేట రిజర్వాయర్ లోకి మంగళవారం రోజున మిడ్ మానేరు రిజర్వాయర్ నుండి వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో నీటిని రెండు పంపుల ద్వారా విడుదల చేయడం జరిగింది. నీటిని విడుదల చేయడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కోనరావుపేట మండల ప్రజలు, రైతులు ధన్యవాదాలు తెలిపారు.

# దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేదలు ఆర్థికంగా ఎదిగేలా తోడ్పాటు.

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ. మినీ డైరీ( పైలెట్ ప్రాజెక్టు ) కింద పాడి గేదెల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, చొప్పదండి ఎమ్మెల్యే.**



**బోయినపల్లి, ( ప్రజాబలం ),** మంగళవారం రోజున బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామంలో ఏర్పాటు చేసిన మినీ డైరీ ( పైలెట్ ప్రాజెక్టు ) కింద పాడి గేదెల పంపిణీ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి పాల్గొన్నారు. పాడి గేదెల పంపిణీ కార్యక్రమం ద్వారా దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేదలు ఆర్థికంగా ఎదిగేలా తోడ్పాటు అందిస్తుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.

మంగళవారం రోజున కాళోజి జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. షెడ్యూల్ కుల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ ద్వారా 19 మంది లబ్ధిదారులకు 38 గేదెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రతిరోజు ఒక్కో కేంద్రాల ద్వారా దాదాపు 12 లీటర్ల పాలు వస్తాయని, రోజుకు ఒక్కో గేదె పై 1000 రూపాయల పైగా సంపాదించే అవకాశం ఉందని అన్నారు. గేదెల పంపిణీ కార్యక్రమం ద్వారా దారిద్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలు పేదరికం నుంచి బయటపడే ఆస్కారం ఉంటుందని తెలిపారు. ప్రతి లబ్ధిదారులకు రెండు గేదెలను పంపిణీ చేస్తున్న నేపథ్యంలో రోజుకు ?2,000 వరకు సంపాదించుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. పాడి రైతులు స్వయంగా వెళ్లి గేదెలను కొనుగోలు చేసి తీసుకొని రావడం జరిగిందని తెలిపారు. గేదెల కోసం అవసరం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి లబ్ధిదారుడికి గేదె ఆరోగ్యం, ఆహారం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరిస్తూ కరపత్రం అందించాలని కలెక్టర్ సూచించారు. పాడి గేదెల ఆరోగ్యం పట్ల లబ్ధిదారులు అప్రమత్తంగా ఉండాలని, వెటర్నరీ డాక్టర్ల సూచనలు తప్పకుండా పాటించాలని, నాణ్యమైన దాన పశువులకు అందజేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత సమాజంలో అత్యంత వెనుకబడిన దళితుల నాదుకోవడానికి మంచి విద్య అందించడంతో పాటు ప్రత్యమ్నాయ ఉపాధి మార్గాలు అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. పేద వర్గాలు చదువుకునే గురుకులాలలో పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు 40 శాతం డైట్ చార్జీలు, 200% కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం పెంచింది అని తెలిపారు. గతం కంటే రెట్టింపుగా విదేశీ విద్యకు రేవంత్ సర్కార్ నిధులు విడుదల చేస్తుందని, గత సంవత్సరం 500 మంది వరకు దళిత వర్గాల బిడ్డలకు విదేశాలలో చదువుకునేందుకు 20 లక్షలు ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం ద్వారా దళిత వర్గాల విద్యార్థులకు మెరుగైన విద్య కల్పనకు చర్యలు చేపట్టామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో క్యాబినెట్ లో నలుగురు దళిత వర్గాలకు చెందిన నాయకులకు భాగస్వామ్యం కల్పించడం జరిగిందని తెలిపారు. ఎస్సీ సంక్షేమ శాఖ కింద మన సిరిసిల్ల జిల్లాలో అత్యధికంగా యూనిట్లు గ్రౌండ్ చేయడం జరిగిందని, సిరిసిల్ల జిల్లాలో మానవతా దుప్పదంతో ఆలోచిస్తూ క్షేత్రస్థాయిలో పనిచేసే కలెక్టర్ ఉండడం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని, ప్రజలకు సేవలు అందిస్తున్న కలెక్టర్కు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు తెలియజేశారు. యూరియా సమస్యను చాకచక్యంగా పరిష్కరించడంలో కలెక్టర్ కీలక పాత్ర పోషిస్తున్నారని, ఇంటి పెద్ద లాగా జిల్లా కలెక్టర్ పని చేస్తున్నారని అన్నారు. బోయినపల్లి మండలం లో దరఖాస్తు పెట్టుకున్న ప్రతి ఒక్కరికి పాడి గేదెలు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయంతో పాటు పాడి పంటలు పెరిగితే పేద కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మెరుగవుతాయని అన్నారు. ముందుగా 40 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అనంతరం కుదురుపాక లోని పశువైద్యశాల ఉప కేంద్రాన్ని పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేయుటకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఈ డి ఎస్ సి కార్పొరేషన్ స్వప్న, సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కోనాయిపల్లి లో యూరియా కోసం బారులు తీరిన రైతులు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** మంగళవారం రోజున వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన కోనాయిపల్లి లో రైతులు యూరియా కోసం వేకువజాము నుండే బారులు తీరి నిలబడడం జరిగింది. సోమవారం రాత్రి లారీలో కేవలం 450 యూరియా బస్తాలు రావడంతో రైతులకు యూరియా దొరుకుతుందో, లేదో అని ఒక్కసారిగా రైతులు ఎరువుల దుకాణం వద్దకు రావడంతో రద్దీ పెరిగింది. ఒక రైతుకు ఆధార్ కార్డు, పట్టాదారు పాసుబుక్, జిరాక్స్ కాపీలు తీసుకొని కేవలం రెండు బస్తాల యూరియా మాత్రమే ఇవ్వడంతో రైతులు తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. నారు ఎదిగే సమయంలో పొలంలో తగినంత యూరియా చల్లుతేనే వరి ఏపుగా పెరుగుతుందని, అధిక దిగుబడి ఇస్తాయని, తగినంత యూరియా చల్లకుంటే, వరి దిగుబడి తగ్గి రైతులం నష్టపోవాల్సి వస్తుందని రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఎరువుల దుకాణం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వేములవాడ పట్టణ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి రైతులకు క్రమ పద్ధతి ప్రకారం యూరియా బస్తాల పంపిణీకి సహకరించారు. ఈ సందర్భంగా కోనాయిపల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్ అనే రైతు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ప్రత్యేకమైన చొరవ తీసుకొని రైతులకు సరిపడేంత యూరియాను సరఫరా చేసి, రైతులు ఆర్థికంగా నష్టపోకుండా చూడాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# గుండ్ల మర్పల్లి గ్రామంలో గ్రామసభ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీవో అంజి రెడ్డి



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 9 ( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి / గుండ్ల మర్పల్లి గ్రామంలో ఉపాధి హామీ వర్క్ గురించి ఆడిట్ జరుగుతుంది కావున గ్రామస్తులతో గ్రామ సభ పెట్టడం జరిగింది గ్రామ సభకు మండల అధికారులు గ్రామస్తులు పాల్గొని గ్రామంలో జరిగినవర్క్స్ గురించి చర్చించడం జరిగిందని తెలిపారు అదేవిధంగా జరగవలసిన అవసరాల గురించి కూడా చర్చించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమానికి గ్రామస్తులు గ్రామ పెద్దలు వివిధ సంఘాల సభ్యులు హాజరు కావడం జరిగిందని తెలిపారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com